



# DD9 వార్త

తెలుగు దినపత్రిక




సంపుటి : 01 సంచిక : 216 హైదరాబాద్, మార్చి, శుక్రవారం 27, 2027 పేజీలు : 08 వెల : 3.00



## మధ్యాహ్న భోజనంలో చేపల కూర

ఇప్పటివరకు గుడ్లు మాత్రమే అందిస్తున్నాం
విద్యార్థులకు పోషకాహార లోపం ఉండొద్దు
మైనార్టీ విద్యార్థుల కోసం అనేకమైన పథకాలు
విద్యార్థులకు ప్రొటీన్ సక్రమంగా అందించాలి
మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడి

హైదరాబాద్, (డిడి9 వార్త):

తెలంగాణ శాసనసభలో పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, మైనార్టీ సంక్షేమ శాఖలకు సంబంధించిన పద్దులపై జరిగిన చర్చల్లో పలు కీలక అంశాలు వెలుగుచూశాయి. ముఖ్యంగా విద్యార్థుల పోషకాహారం, మత్స్య సంపద అభివృద్ధి, మైనార్టీల విద్యాభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం తన

..మిగతా 2లో



# బంగ్లాదేశ్‌లో పెను విషాదం..

## బస్సు నదిలో పడి 24 మంది మృతి

దౌలాడియా టెర్మినల్ వద్ద ఘోర ప్రమాదం
ఫెర్రీ ఎక్కే సమయంలో అదుపు తప్పిన బస్సు
బస్సులో సుమారు 40–50 మంది ప్రయాణికులు
ఈద్ సెలవుల తర్వాత ఢాకాకు వెళ్తుండగా ప్రమాదం
మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులే
గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు కొనసాగింపు
సైన్యం, పోలీసులు, ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు
ప్రతి ఏడాది ఇలాంటి ప్రమాదాలపై ఆందోళన

హైదరాబాద్, (డిడి9 వార్త):

బంగ్లాదేశ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుని పలువురి ప్రాణాలు బలయ్యాయి. రాజ్‌బరి జిల్లాలోని దౌలాడియా ఫెర్రీ టెర్మినల్ వద్ద బుధవారం సాయంత్రం జరిగిన ఈ దుర్ఘటన దేశాన్ని కుదిపేసింది. ప్రయాణికులతో నిండిన ఒక బస్సు ఫెర్రీపైకి ఎక్కే సమయంలో అదుపు తప్పి నేరుగా పద్మా నదిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు కనీసం 24 మంది మరణించినట్లు అధికారులు ధృవీకరించారు. ఇంకా పలువురు గల్లంతు కావడంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాద సమయంలో బస్సులో సుమారు

..మిగతా 2లో

## దౌత్యంలో మోదీ విఫలం

పశ్చిమాసియా యుద్ధంపై కాంగ్రెస్ విమర్శలు
పాక్ మధ్యవర్తిత్వం చేసిందన్న జై రాం రమేష్
పాక్ పాత్రపై జైరాం రమేశ్ తీవ్ర అభ్యంతరం
ఉగ్రవాదానికి పాక్ మద్దతు ఉందని ఆరోపణలు
అణ్వస్త్ర వ్యాప్తి ఆరోపణలు ప్రస్తావన
పౌరులపై దాడులు, అంతర్గత సమస్యలపై ఆందోళన
అఖిలపక్ష సమావేశం తర్వాత స్పందన

03



# మార్కాపురంలో బస్సు ప్రమాదం

## 14 మంది సజీవదహనం.. 28 మందికి గాయాలు

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.. టిప్పర్ ఢీ
జగిత్యాల నుంచి కనిగిరి వెళ్తున్న బస్సు
కనిగిరి, వింజమూరు, ఉదయగిరి వాసులు
ఐదు నెలల చిన్నారి సజీవదహనం
బస్సు వెనుకభాగంలో ఉన్న వాళ్లంతా సజీవదహనం
ముందుభాగంలో కూర్చున్న వారికి తప్పిన ప్రమాదం
ఘటనపై నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశం



హైదరాబాద్, (డిడి9 వార్త):

ప్రకాశం జిల్లాలోని మార్కాపురం పరిసర ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకున్న భయానక రోడ్డు ప్రమాదం రాష్ట్రాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. రాయవరం సమీపంలోని పలకల గనుల వద్ద ప్రైవేటు ప్రయాణికుల బస్సు, భారీ సరుకు వాహనమైన టిప్పర్ పరస్పరం ఢీకొనడంతో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 14 మంది సజీవ దహనమవగా, మరొక 28 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద తీవ్రత కారణంగా మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు

..మిగతా 2లో

## పారదర్శకంగా పెట్టుబడులు

దావోస్ పర్యటనతో 2.19 లక్షల కోట్ల పెట్టుబడులు
సాంకేతిక, ఔషధ, తయారీ రంగంలో ఎక్కువ ఇన్వెస్ట్‌మెంట్స్
ప్రతి ఒప్పందం నిర్దిష్టమైన ప్రణాళికలతోనే కుదర్చుకున్నాం
పెట్టుబడుల విషయంలో ఎటువంటి అతిశయోక్తులు లేవు
ఈ ఒప్పందాలపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు సిద్ధం
పెట్టుబడులపై ప్రతిపక్షాలకు ఎటువంటి అనుమానాలు అక్కర్లేదు
అసెంబ్లీలో వివరణ ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు



03

## కన్నుల పండువగా ఎదుర్కోలు

దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలంలో ఘనంగా శ్రీ సీతారాముల ఎదురు కోలు మహోత్సవం
వేలాదిగా తరలివచ్చిన భక్తులు
దివ్య దర్శనంతో భక్తి పరవశం
పుష్పాల అలంకరణలతో అందంగా ఆలయం
మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నినాదం
"సీతమ్మ తల్లి గొప్పకాదు కాదు... రామయ్య తండ్రి గొప్ప" అంటూ పండితుల వ్యాఖ్యలు
ధర్మం, కుటుంబ విలువల గొప్పతనం వివరించిన పండితులు
పూజలు, హోమాలు, హారతులతో వైభవంగా ఉత్సవం
చిన్నా పెద్దా తేడా లేకుండా పాల్గొన్న భక్తులు
భక్తి, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనం
భద్రాచలం ఎదురు కోలు మహోత్సవం





07

## నేడు ముఖ్యమంత్రులతో ప్రధాని కీలక సమావేశం

పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో చర్చలు
భవిష్యత్ లో సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేలా చర్యలు
దేశ భద్రత, ఆర్థిక పరిస్థితులపై కీలకమైన సూచనలు
అంతర్జాతీయ వాణిజ్యం, ఇందన అవసరాలపై చర్చ
యుద్ధం కారణంగా దేశంలో అనిశ్చితికర పరిస్థితులు
భవిష్యత్ లో సద్దుమణిగే అవకాశం ఉందని కేంద్రం ఆశాభావం



02

## విద్య, వైద్యం మాకు ప్రధానాంశాలు

ఆరోగ్యరంగాన్ని మరింత బలోపేతం చేస్తాం
వైద్యరంగానికి తగినన్ని నిధులు కేటాయిస్తాం
తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలబెడతాం
గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని నీరు గార్చింది
మేం రూ. 2,408 కోట్ల బకాయిలను కట్టాం
ప్రతి కుటుంబానికి నాణ్యమైన వైద్యం అందాలి
విదేశాల్లో ఉన్న నిపుణులను రాష్ట్రానికి రప్పిస్తాం
అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, (డిడి9 వార్త):

విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వ పాలనలో అత్యంత ప్రాధాన్యాంశాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఆరోగ్య రంగాన్ని సమగ్రంగా బలోపేతం చేయాలని ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. శాసనసభలో జరిగిన చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి విస్తృతంగా మాట్లాడారు. వైద్యానికి తగిన నిధులు కేటాయిస్తూ తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపే దిశగా ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో పేదలకు నాణ్యమైన

..మిగతా 2లో

## నేడు ముఖ్యమంత్రులతో
# ప్రధాని కీలక సమావేశం

**నేషనల్‌బ్యూరో, (డిడి9 వార్త):**

పశ్చిమాసియా ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. భవిష్యత్తులో తలెత్తే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా సమన్వయాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రినరేంద్ర మోదీ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మార్చి 27న సమావేశం కానున్నారు. సాంకేతిక వేదిక ద్వారా నిర్వహించనున్న ఈ సమావేశంలో దేశ భద్రత, ఆర్థిక పరిస్థితులు, అవసరమైన సన్నద్ధత చర్యలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించనున్నట్లు కేంద్ర వర్గాలు వెల్లడించాయి.

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం అంతర్జాతీయ వాణిజ్యం, ఇంధన సరఫరాలు, ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని కేంద్రం భావిస్తోంది. ముఖ్యంగా ముడి చమురు సరఫరా మార్గాల్లో అంతరాయాలు ఏర్పడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాలు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించనుంది. అవసరమైన వస్తువుల నిల్వలు, సరఫరా వ్యవస్థలు, అత్యవసర సేవల నిర్వహణ వంటి అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉండాలని కేంద్రం అభిప్రాయపడుతోంది. ఈ సమావేశంలో ప్రతి రాష్ట్రం తమ తమ సన్నద్ధతపై వివరాలు తెలియజేయాలని కోరనున్నట్లు సమాచారం. విపత్తు నిర్వహణ వ్యవస్థలు, ఆరోగ్య రంగ సౌకర్యాలు, ఆహార భద్రత, ఇంధన నిల్వలు వంటి కీలక అంశాల్లో ఉన్న పరిస్థితిని సమీక్షించనున్నారు. అలాగే అవసరమైతే కేంద్రం నుంచి అందించాల్సిన సహాయం, మార్గదర్శకాలు గురించి కూడా చర్చించనున్నారు.

ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధం కారణంగా ఏర్పడిన సంక్లిష్ట పరిస్థితులు త్వరగా సద్దుమణిగే అవకాశాలు తక్కువగా ఉన్నాయని, దీర్ఘకాలం కొనసాగవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితిని పరీక్షా సమయంగా అభివర్ణిస్తూ దేశం మొత్తం ఏకమై ఎదుర్కొనాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ నేపథ్యంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పని చేయడం అత్యంత అవసరమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. 'టీం ఇండియా' భావనతో సమన్వయంతో ముందుకు సాగితేనే సవాళ్లను అధిగమించగలమని అన్నారు. కేంద్రం తీసుకునే నిర్ణయాలు, రాష్ట్రాలు అమలు చేసే చర్యలు పరస్పరం అనుసంధానంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రజల ప్రయోజనాలే ప్రధానంగా ఉండేలా నిర్ణయాలు తీసుకోవాలని రాష్ట్రాలను కోరారు.

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. అవసరానికి మించి నిల్వలు చేసుకోవడం, వదంతులను నమ్మడం వంటి చర్యలు సమస్యలను మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వాల నుంచి వచ్చే అధికారిక సమాచారం మాత్రమే నమ్మాలని సూచించారు. ఏ పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనే ధైర్యం ప్రజల్లో ఉండాలని అన్నారు.

ఇక ఈ సమావేశానికి ముందు కేంద్ర ప్రభుత్వ విభాగాలు పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. విదేశాంగ, రక్షణ, ఆర్థిక, పౌరసరఫరాల వంటి శాఖలు తమ తమ రంగాల్లో ఎదురయ్యే సవాళ్లపై నివేదికలు సిద్ధం చేస్తున్నాయి. ఈ నివేదికల ఆధారంగా రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల భారతీయుల భద్రత అంశం కూడా కీలకంగా మారింది. ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న భారతీయులను సురక్షితంగా ఉంచేందుకు ఇప్పటికే కేంద్రం చర్యలు ప్రారంభించింది. అవసరమైతే వారిని స్వదేశానికి తరలించే ఏర్పాట్లపై కూడా చర్చ జరుగుతోంది.

ఇంధన సరఫరాల విషయంలో ఎలాంటి అంతరాయాలు రాకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఈ అంశంపై కూడా రాష్ట్రాలతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకునే దిశగా కేంద్రం ముందుకు సాగుతోంది. ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి, రవాణా రంగాలపై ప్రభావం తగ్గించే చర్యలను ప్రాధాన్యంగా తీసుకునే అవకాశం ఉంది. ఆహార భద్రత అంశంపైనా కేంద్రం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. అవసరమైన ధాన్య నిల్వలు, పంపిణీ వ్యవస్థలు సమర్థంగా పని చేయాలంటే రాష్ట్రాలు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించనుంది. ధరల పెరుగుదలను నియంత్రించేందుకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని భావిస్తోంది. మొత్తంగా పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా అప్రమత్తత అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల్లో కేంద్రం చేపడుతున్న చర్యలు, రాష్ట్రాలతో నిర్వహించనున్న సమావేశం కీలకంగా మారింది. సమన్వయంతో, ముందస్తు ప్రణాళికలతో ముందుకు సాగితేనే ఈ సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కోగలమనే విశ్వాసాన్ని కేంద్రం వ్యక్తం చేస్తోంది.

# బంగ్లాదేశ్‌లో పెను విషాదం..

**మొదటిపేజీ తరువాయి**

40 నుంచి 50 మంది వరకు ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది ఈద్ పండుగ సెలవులు ముగించుకుని తిరిగి రాజధాని ఢాకాకు వెళ్తున్న వారేనని సమాచారం. ఆనందంగా కుటుంబాలతో కలిసి పండుగ జరుపుకుని తిరిగి ప్రయాణం మొదలుపెట్టిన ఈ ప్రయాణికులు ఇలాంటి విషాదాన్ని ఎదుర్కొవడం అందరినీ కలచివేసింది. ముఖ్యంగా చిన్నపిల్లలు, మహిళలు కూడా మృతుల్లో ఉండటం బాధను మరింత పెంచింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, సాయంత్రం సుమారు 5 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ఫెర్రీపైకి బస్సును ఎక్కించే సమయంలో ఒక్కసారిగా వాహనం నియంత్రణ కోల్పోయింది. బస్సు ఒకవైపుకు ఒరిగి, వెంటనే ఫెర్రీ అంచు దాటి నేరుగా నదిలో పడిపోయింది. సుమారు 30 అడుగుల లోతులో బస్సు మునిగిపోయినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడి స్థానికులు, సిబ్బంది వెంటనే స్పందించి సహాయక చర్యలు ప్రారంభించారు. అగ్నిమాపక శాఖ, నేవీ, పోలీసులు, కోస్ట్ గార్డ్ బృందాలు తక్షణమే ఘటనాస్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టాయి. గజఈతగాళ్లు నదిలోకి దిగి ప్రయాణికులను వెతికే ప్రయత్నం చేశారు. ఇప్పటివరకు 20కి పైగా మృతదేహాలను వెలికితీశారు. అందులో మహిళలు, చిన్నారులు అధికంగా ఉన్నారని అధికారులు తెలిపారు. కొందరు గాయాలతో బయటపడ్డారు. వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

ప్రమాదం నుంచి బయటపడ్డ ఓ వ్యక్తి చెప్పిన వివరాలు హృదయ విదారకంగా ఉన్నాయి. తాను ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నానని, కానీ తన భార్య, బిడ్డ తన కళ్లముందే నీటిలో మునిగిపోయారని అతను రోదిస్తూ చెప్పిన మాటలు అక్కడున్న వారిని కంటతడి పెట్టించాయి. ఈ ఘటనలో కుటుంబాలను కోల్పోయిన వారి పరిస్థితి మరింత విషాదకరంగా మారింది.

మునిగిపోయిన బస్సును బయటకు తీయడానికి అధికారులు భారీ యంత్రాలను వినియోగిస్తున్నారు. క్రేన్ల సహాయంతో బస్సును పైకి లాగేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో సహాయక చర్యలకు కొంత ఇబ్బంది కలుగుతోందని అధికారులు తెలిపారు. రాత్రి వేళల్లో చీకటి కారణంగా గాలింపు చర్యలను కొంతసేపు నిలిపివేసి, తిరిగి ఉదయం ప్రారంభిస్తున్నారు. ఇంకా కొంతమంది ప్రయాణికులు నదిలోనే చిక్కుకుని ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు.

ఈ ప్రమాదం నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో రోడ్డు మరియు జల రవాణా భద్రతపై మరోసారి చర్చ మొదలైంది. ప్రతి సంవత్సరం అక్కడ ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సరైన నియంత్రణలు లేకపోవడం, వాహనాల సాంకేతిక లోపాలు, డ్రైవర్ నిర్లక్ష్యం వంటి కారణాల వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఫెర్రీలపై వాహనాలను ఎక్కించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించకపోవడం కూడా ఇలాంటి ప్రమాదాలకు దారితీస్తుందని అంటున్నారు.

ప్రభుత్వం ఈ ఘటనపై విచారణకు ఆదేశించింది. బాధితుల కుటుంబాలకు అన్ని విధాలా సహాయం అందిస్తామని హామీ ఇచ్చింది. మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటించే అవకాశం ఉంది. అలాగే గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఈ ఘటన బంగ్లాదేశ్‌లో మరో పెద్ద విషాదంగా నిలిచింది.

# దేశంలో ఇంధన కొరత లేదు

- ప్రజల ఆందోళనతో మరోసారి కేంద్రం స్పష్టం
- సోషల్ మీడియాలో పెరుగుతున్న దుష్ప్రచారం
- దేశంలో నిల్వలు పుష్కలంగా ఉన్నాయన్న ప్రభుత్వం
- పూర్తి సామర్థ్యంతో పని చేస్తున్న రిఫైనరీలు
- సజావుగానే ఎల్‌పీజీ సరఫరా
- పానిక్ బయ్యింగ్ వల్లే పెరుగుతున్న రద్దీ
- ధరలపై ఎలాంటి మార్పులు లేదని వివరణ
- పీఎన్‌జీ వినియోగంపై ప్రోత్సాహం
- తప్పుడు ప్రచారంపై కఠిన చర్యలు



**నేషనల్‌బ్యూరో, (డిడి9 వార్త):**

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ కొరత ఉందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న వదంతులు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో కేంద్ర పెట్రోలియం శాఖ వెంటనే స్పందించి పరిస్థితిపై పూర్తి వివరాలు వెల్లడించింది. ప్రజలు అపోహలకు లోనవకుండా అధికారిక సమాచారం మాత్రమే నమ్మాలని, అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేయవద్దని కోరింది. ప్రస్తుతం దేశంలో ఇంధన సరఫరా పూర్తిగా సాధారణంగా కొనసాగుతోందని, ఎక్కడా అంతరాయం లేదని స్పష్టం చేసింది.

ఇటీవల పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా దేశంలో ఇంధన కొరత వస్తుందనే వదంతులు సోషల్ మీడియాలో వేగంగా వ్యాపించాయి. ఈ వార్తలను నమ్మిన కొందరు ప్రజలు ముందస్తుగా పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయడానికి పెట్రోల్ బంకుల వద్ద క్యూలు కట్టడం ప్రారంభించారు. కొన్ని నగరాల్లో అసాధారణ రద్దీ కనిపించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అయితే ఈ రద్దీకి అసలు కారణం సరఫరా లోటు కాకుండా పానిక్ బయ్యింగ్ మాత్రమేనని అధికారులు తెలిపారు.కేంద్ర పెట్రోలియం శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం ప్రస్తుతం దేశంలో కనీసం 60 రోజులకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి. వ్యూహాత్మక నిల్వలను కలుపుకుంటే ఈ నిల్వలు సుమారు 74 రోజులకు సరిపడతాయి. అంటే తక్షణ భవిష్యత్తులో ఇంధన కొరత వచ్చే అవకాశమే లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ స్థాయి నిల్వలు ఉండటం వల్ల ఎలాంటి అత్యవసర పరిస్థితులు వచ్చినా దేశం ఎదుర్కొనే సామర్థ్యం ఉందని చెప్పారు.

దేశంలోని అన్ని చమురు శుద్ధి కేంద్రాలు ప్రస్తుతం 100 శాతం సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. ఎక్కడా ఉత్పత్తి తగ్గింపు లేదు. దీంతో సరఫరా వ్యవస్థ ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతోంది. భారత్ ప్రపంచంలోనే పెద్ద రిఫైనింగ్ సామర్థ్యం కలిగిన దేశాలలో ఒకటిగా నిలిచింది. అంతేకాకుండా దేశీయ అవసరాలను తీర్చడమే కాకుండా విదేశాలకు కూడా పెట్రోలియం ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. ఈ నేపథ్యంలో దేశీయ అవసరాలు పూర్తిగా భద్రంగా ఉన్నాయని కేంద్రం పేర్కొంది.గ్యాస్ సిలిండర్ల విషయంలో కూడా ఎలాంటి కొరత లేదని కేంద్రం స్పష్టం చేసింది. దేశంలో ఎల్‌పీజీ ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని తెలిపింది. ప్రస్తుతం రోజుకు సుమారు 50 లక్షల సిలిండర్లు వినియోగదారులకు సరఫరా అవుతున్నాయి. అవసరమైతే విదేశాల నుంచి అదనపు గ్యాస్ దిగుమతులు కూడా చేసుకునే ఏర్పాట్లు ఉన్నాయని పేర్కొంది. దీంతో గృహ వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు.

ఇటీవల పెట్రోల్ బంకుల వద్ద కనిపిస్తున్న భారీ రద్దీకి అసలు కారణం సరఫరా లోటు కాదని కేంద్రం స్పష్టం చేసింది. కొందరు సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను నమ్మి ముందస్తుగా ఎక్కువగా ఇంధనం కొనుగోలు చేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని తెలిపింది. ఇలా అవసరానికి మించి కొనుగోలు చేస్తే సరఫరా వ్యవస్థపై అనవసర ఒత్తిడి పడుతుందని హెచ్చరించింది. అందువల్ల ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించింది.పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని వస్తున్న వార్తలను కూడా కేంద్రం ఖండించింది. ప్రస్తుతం దేశంలో ఇంధన ధరల్లో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేసింది. సరఫరా, ధరల విషయంలో పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని అధికారులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పరిస్థితులను బట్టి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) వినియోగాన్ని కూడా ప్రోత్సహిస్తోంది. ఇది ఎల్‌పీజీతో పోలిస్తే తక్కువ ధరలో లభించడమే కాకుండా పర్యావరణానికి కూడా అనుకూలమని తెలిపింది. అందుబాటులో ఉన్న నగరాల్లో ప్రజలు పీఎన్‌జీకి మారాలని సూచించింది. దేశవ్యాప్తంగా గ్యాస్ పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరించింది. ఇలాంటి వదంతులు ప్రజల్లో భయాన్ని కలిగించడం మాత్రమే కాకుండా సరఫరా వ్యవస్థను కూడా దెబ్బతీస్తాయని పేర్కొంది. అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి నిజమైన సమాచారాన్ని మాత్రమే పంచుకోవాలని సూచించింది.

ప్రస్తుతం దేశంలో ఇంధన భద్రతకు ఎలాంటి ముప్పు లేదని కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. పశ్చిమాసియా పరిస్థితులు ఉన్నప్పటికీ సరఫరా వ్యవస్థపై ఎలాంటి ప్రభావం లేదని తెలిపింది. కనీసం వచ్చే రెండు నెలల పాటు ఇంధన సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయని పేర్కొంది. ప్రజలు అపోహలకు లోనవకుండా ప్రశాంతంగా ఉండాలని, అవసరానికి మించిన కొనుగోళ్లు చేయవద్దని విజ్ఞప్తి చేసింది. దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ కొరతపై వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యమని స్పష్టమైంది. సరఫరా, నిల్వలు, ధరలు అన్నీ నియంత్రణలోనే ఉన్నాయి. ప్రజలు సోషల్ మీడియా రూమర్లను నమ్మకుండా అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మడం చాలా అవసరం. బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ఇలాంటి పరిస్థితులు సులభంగా నియంత్రణలో ఉంటాయి.

# మార్కాపురంలో ఘోర బస్సు ప్రమాదం



**మొదటిపేజీ తరువాయి**

అంచనా వేస్తున్నారు.

వివరాల్లోకి వెళ్తే... తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల ప్రాంతం నుంచి నెల్లూరు జిల్లా కనిగిరి వైపు బయలుదేరిన హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేటు బస్సు గురువారం ఉదయం సుమారు 6 గంటల నుంచి 6.30 గంటల మధ్య రాయవరం సమీపానికి చేరుకుంది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న టిప్పర్ వాహనాన్ని బస్సు ఢీకొట్టినట్లు ప్రాథమిక సమాచారం. ఢీకొన్న వెంటనే రెండు వాహనాల్లోనూ మంటలు చెలరేగి క్షణాల్లోనే విస్తరించాయి. ప్రమాదం జరిగిన ప్రదేశం పలకల గనుల ప్రాంతం కావడంతో చుట్టుపక్కల అగ్ని నియంత్రణకు అనుకూల పరిస్థితులు లేకపోవడం మంటలు అదుపులోకి రావడాన్ని ఆలస్యం చేసింది.

బస్సులో మొత్తం 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. ప్రమాద సమయంలో బస్సు వెనుక భాగంలో కూర్చున్న ప్రయాణికులు మంటల్లో చిక్కుకుని బయటకు రావడానికి అవకాశం లేకపోవడంతో సజీవ దహనమయ్యారు. ముందు భాగంలో ఉన్న కొంతమంది ప్రయాణికులు ప్రమాదాన్ని గుర్తించి తక్షణమే బయటకు దూకడంతో ప్రాణాలు దక్కించుకున్నారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమించారు. పూర్తిగా దగ్ధమైన బస్సు, టిప్పర్ వాహనాల నుంచి మృతదేహాలను వెలికితీయడం సిబ్బందికి కష్టతరంగా మారింది. దహనమై గుర్తుపట్టలేని స్థితిలో ఉన్న మృతదేహాలను సేకరించి సమీప ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిని మార్కాపురంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ముగ్గురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం.ఈ ఘటనలో మరణించిన వారిలో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన వారు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులుగా గుర్తించిన వారిలో అంబటి అనిల్, అతని ఐదు నెలల చిన్నారి, బందారు పద్మ, ముత్తంగి వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి పిచ్చమ్మ, తమ్మిశెట్టి రుక్మిణి, ఉప్పు రమాదేవి, పొదిరి మహేంద్ర, ఎన్. ప్రభావతి, కత్తి జయరాములు, ఆత్మకూరు చిన్ని, దేవేంద్ర రామయ్య, చైత్ర, జ్యోతి ఉన్నారు. మిగిలిన వారి గుర్తింపునకు అధికారులు చర్యలు చేపట్టారు.

ప్రమాద సమాచారంతో ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. మృతుల బంధువులు, స్థానికులు పెద్ద ఎత్తున ఘటనాస్థలానికి చేరుకుని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదం తీవ్రత కారణంగా వాహనాలు పూర్తిగా కాలిపోయి ఇనుప మిగులు మాత్రమే మిగిలిన దృశ్యాలు హృదయ విదారకంగా కనిపించాయి. ఘటనాస్థలాన్ని మార్కాపురం ఉప కలెక్టర్ శ్రీనివాసులు, స్థానిక శాసన సభ్యుడు కందుల నారాయణరెడ్డి సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి సమగ్ర విచారణ చేపట్టాలని పోలీసులకు సూచించారు.

ఈ దుర్ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులో ప్రయాణిస్తున్న అమాయక ప్రజలు సజీవ దహనమవడం బాధాకరమని పేర్కొన్నారు. జిల్లా అధికారులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్న ఆయన, గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రమాదానికి దారితీసిన కారణాలపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఇక ఈ ఘటనపై మంత్రి నారా లోకేశ్తో పాటు గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి తదితరులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, గాయపడిన వారి చికిత్స ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.

ప్రాథమికంగా వాహనాల అధిక వేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, అలాగే రహదారి పరిస్థితులు ఈ ప్రమాదానికి కారణమై ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. అయితే ఖచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు సాంకేతిక బృందాలతో కలిసి పరిశీలన కొనసాగుతోంది. వాహనాల అవశేషాలను పరిశీలించి ప్రమాదానికి దారితీసిన అంశాలను గుర్తించనున్నారు.

# విద్య, వైద్యం మాకు ప్రధానాంశాలు



**మొదటిపేజీ తరువాయి**

వైద్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలలో ఉన్న లోపాలను సరిదిద్దుతూ, ప్రజలకు మరింత ప్రయోజనం కలిగేలా మార్పులు తీసుకువస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పెండింగ్‌లో ఉన్న బకాయిలను తమ ప్రభుత్వం బాధ్యతగా స్వీకరించి చెల్లించిందని వివరించారు. గత ప్రభుత్వ కాలంలో నిలిచిపోయిన చెల్లింపులు ఆస్పత్రులపై తీవ్ర ప్రభావం చూపాయని పేర్కొన్నారు.

ఇప్పటివరకు తమ ప్రభుత్వం మొత్తం రూ.2,408 కోట్లను ఆరోగ్యశ్రీ బకాయిల రూపంలో చెల్లించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందులో ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని వివరించారు. ఈ చెల్లింపుల వల్ల ఆస్పత్రుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటమే కాకుండా, పేదలకు సేవలు నిరాటంకంగా అందుతున్నాయని పేర్కొన్నారు.

తమ ప్రభుత్వ హయాంలో పేదల వైద్యం కోసం భారీగా నిధులు ఖర్చు చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. మొత్తం 27 నెలల పాలనలో పేదల వైద్య సేవల కోసం రూ.4,500 కోట్లను వినియోగించినట్లు తెలిపారు. ఇది తమ ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంపై ఇంత పెద్ద ఎత్తున వ్యయం చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించగలిగామని చెప్పారు.

ఇక సీఎం రిలీఫ్ ఫండ్ కూడా ప్రజలకు విస్తృతంగా సహాయం అందించినట్లు వివరించారు. మొత్తం రూ.2,046 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. గతంలో ఈ చెక్కుల పంపిణీలో అవినీతి జరిగిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తూ అర్హులైన వారికి నేరుగా సహాయం అందించే విధానాన్ని అమలు చేస్తోందన్నారు.

ఆరోగ్య రంగంలో నిర్మాణాత్మక మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. టీచింగ్ ఆస్పత్రుల పరిస్థితిపై ప్రత్యేకంగా స్పందిస్తూ, ఈ ఆస్పత్రులకు రోగుల రాక తగ్గిపోవడం ఆందోళనకరమని అన్నారు. ఈ పరిస్థితిని మెరుగుపర్చేందుకు పరిపాలనలో మార్పులు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ క్రమంలో టీచింగ్ కాలేజీల నిర్వహణ బాధ్యతలను ప్రతిభావంతమైన ఉన్నతాధికారులకు అప్పగించాలని నిర్ణయించామని చెప్పారు.

ప్రతి కుటుంబానికి భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం కొత్త పథకాన్ని రూపొందించిందని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా కల్పించే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ పథకం ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలకు భరోసా కల్పించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో నైపుణ్యం కలిగిన వైద్యుల సేవలను రాష్ట్రంలో వినియోగించుకునే దిశగా కూడా ప్రభుత్వం ఆలోచనలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. విదేశాల్లో ఉన్న నిపుణులైన వైద్యులను రాష్ట్రానికి ఆహ్వానించి, ఇక్కడి వైద్య సేవలను మరింత మెరుగుపర్చాలని యోచిస్తున్నామని చెప్పారు. దీనివల్ల అత్యాధునిక వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

ఇక రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధిపై కూడా ప్రభుత్వం దృష్టి సారించిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ముఖ్యంగా ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించి కీలక ప్రకటన చేశారు. గోషామహల్ ప్రాంతంలో 30 ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ.3 వేల కోట్ల వ్యయంతో ఆధునిక సౌకర్యాలతో కొత్త ఆస్పత్రిని నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు.

ఈ ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే రాష్ట్రంలో వైద్య సేవల స్థాయి మరింత మెరుగుపడుతుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యాధునిక సదుపాయాలతో కూడిన ఈ ఆస్పత్రి పేదలకు అధిక నాణ్యత గల వైద్యం అందించే కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు.

మరోవైపు ప్రజాప్రతినిధులు, నిపుణులు, వైద్యులు ఇచ్చే సూచనలను ప్రభుత్వం స్వాగతిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసం తీసుకునే ప్రతి నిర్ణయంలో భాగస్వామ్యాన్ని పెంచాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఆరోగ్య రంగంలో ఉన్న లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దేందుకు సమగ్ర చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మొత్తంగా రాష్ట్రంలో వైద్య రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి, ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన వైద్యం అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్య, ఆరోగ్యం అనే రెండు కీలక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలపాలని ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు.

# మధ్యాహ్న భోజనంలో చేపల కూర

మొదటిపేజీ తరువాయి



దృఢ సంకల్పాన్ని వెల్లడించింది. ఈ సందర్భంగా సంబంధిత శాఖల మంత్రులు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమగ్రంగా సమాధానాలు ఇస్తూ ప్రభుత్వ ప్రణాళికలను వివరించారు.

శాసనసభలో మాట్లాడుతూ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్రంలోని విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మధ్యాహ్న భోజన పథకంలో కీలక మార్పులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా పోషకాహార లోపాలను తగ్గించేందుకు చేపలను కూడా మధ్యాహ్న భోజనంలో భాగంగా అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు. ఇప్పటివరకు గుడ్లు, పాలు వంటి ఆహార పదార్థాలను అందిస్తూ వచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు చేపలను చేర్చడం ద్వారా విద్యార్థులకు మరింత ప్రోటీన్ అందేలా చర్యలు తీసుకుంటోందని ఆయన వివరించారు.

రాష్ట్రంలో విస్తారంగా ఉన్న జలవనరులను వినియోగించుకుని మత్స్య సంపదను పెంపొందించడమే కాకుండా, విద్యార్థులకు కూడా నాణ్యమైన ఆహారం అందించాలనే ద్వంద్వ లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి పేర్కొన్నారు. చేపల వినియోగం వల్ల పిల్లల్లో శారీరక, మానసిక వికాసం మెరుగవుతుందని నిపుణులు సూచిస్తున్నారని చెప్పారు. ఈ పథకాన్ని దశలవారీగా అమలు చేస్తామని, మొదటగా కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించి తరువాత రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని వెల్లడించారు.

ఇదే సందర్భంలో రాష్ట్ర పశుసంపదపై మంత్రి శ్రీహరి ప్రస్తావిస్తూ, తెలంగాణ దేశంలోనే బలమైన పశుసంపద కలిగిన రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. ముఖ్యంగా గుడ్ల ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. పౌల్ట్రీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగానే ఈ స్థాయి సాధ్యమైందని పేర్కొన్నారు. రైతులకు సబ్సిడీలు, మౌలిక సదుపాయాలు, శిక్షణ కార్యక్రమాలు అందించడం ద్వారా పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేస్తున్నామని వివరించారు.

మత్స్య రంగ అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి చెప్పారు. చెరువులు, కుంటలు, జలాశయాల్లో చేపల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు చేప పిల్లల పంపిణీ, మత్స్యకారులకు సాయపథకాలు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. దీని వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు.

మరోవైపు మైనార్టీ సంక్షేమ శాఖకు సంబంధించిన చర్చలో మంత్రి అజారుద్దీన్ కీలక ప్రకటనలు చేశారు. రాష్ట్రంలో మైనార్టీల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. విద్యారంగంలో వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో భారీగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు వసతి గృహాలు, పాఠశాలలు, కళాశాలలు, పాఠ్యపుస్తకాలు, వేతన భత్యాలు వంటి అనేక సౌకర్యాలు అందిస్తున్నామని వివరించారు. మైనార్టీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నామని, విదేశీ విద్యకు కూడా ఆర్థిక సహాయం అందిస్తున్నామని మంత్రి చెప్పారు. ఈ చర్యల వల్ల మైనార్టీ వర్గాల విద్యా స్థాయి మెరుగుపడుతోందని, సమాజంలో సమాన అవకాశాలు పెరుగుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. విద్య ద్వారానే సమాజంలో స్థిరమైన మార్పులు సాధ్యమని, అందుకే ప్రభుత్వం ఈ రంగంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.

క్రీడా రంగంపైనా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించిందని సంబంధిత శాఖ ప్రతినిధులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ, సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రాన్ని క్రీడా రంగంలో ముందంజలో నిలపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు.

ఈ మొత్తం చర్చల అనంతరం పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, మైనార్టీ సంక్షేమ శాఖలకు సంబంధించిన పద్దులను శాసనసభ ఆమోదించింది. ఈ పద్దుల ద్వారా ఆయా రంగాల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. ముఖ్యంగా విద్యార్థుల పోషకాహారం మెరుగుపరచడం, పశుసంపద పెంపకం, మత్స్య రంగాభివృద్ధి, మైనార్టీల విద్యా పురోగతి వంటి అంశాల్లో ఈ నిర్ణయాలు కీలకంగా మారనున్నాయి.

మొత్తం మీద శాసనసభలో జరిగిన ఈ చర్చలు రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రతిబింబంగా నిలిచాయి. ప్రజల సంక్షేమం, విద్యార్థుల ఆరోగ్యం, రైతుల అభ్యున్నతి, మైనార్టీల విద్యాభివృద్ధి వంటి విభిన్న రంగాల్లో సమగ్ర ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టమైంది. ఇకపై ఈ పథకాలు భూమిపై ఎలా అమలవుతాయన్నదే ముఖ్యంగా మారింది.

# పారదర్శకంగా పెట్టుబడులు

- దావోస్ పర్యటనతో 2.19 లక్షల కోట్ల పెట్టుబడులు
- సాంకేతిక, ఔషధ, తయారీ రంగంలో ఎక్కువ ఇన్వెస్ట్‌మెంట్స్
- ప్రతి ఒప్పందం నిర్దిష్టమైన ప్రణాళికలతోనే కుదర్చుకున్నాం
- పెట్టుబడుల విషయంలో ఎటువంటి అతిశయోక్తులు లేవు
- ఈ ఒప్పందాలపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు సిద్ధం
- పెట్టుబడులపై ప్రతిపక్షాలకు ఎటువంటి అనుమానాలు అక్కర్లేదు
- అసెంబ్లీలో వివరణ ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

దావోస్ పెట్టుబడులు, అవగాహన ఒప్పందాలపై శాసనసభలో జరిగిన చర్చలు రాజకీయ వేడిని రేకెత్తించాయి. విపక్ష సభ్యులు చేసిన విమర్శలకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమగ్రంగా సమాధానం ఇస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. తెలంగాణకు దావోస్ పర్యటనల ద్వారా గణనీయమైన పెట్టుబడులు ఆకర్షించగలిగామని, ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకమైన మలుపుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

శాసనసభలో మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు, గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈసారి దావోస్ పర్యటన ఫలప్రదంగా మారిందని తెలిపారు. రాష్ట్రానికి మొత్తం రూ.2.19 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వచ్చేలా పెట్టుబడిదారులతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెప్పారు. ఈ పెట్టుబడులు పరిశ్రమలు, సమాచార సాంకేతిక రంగం, ఔషధ తయారీ, శక్తి రంగం, మౌలిక వసతులు వంటి విభిన్న రంగాల్లో పెట్టబడనున్నాయని వివరించారు. దీని వల్ల రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయని, యువతకు ఉద్యోగాలు లభించే అవకాశాలు మెరుగవుతాయని మంత్రి స్పష్టం చేశారు.

విపక్ష సభ్యులు చేసిన ఆరోపణలను ఆయన ఖండిస్తూ, ఇవి వాస్తవాలకు విరుద్ధమని అన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వం ఎలాంటి అతిశయోక్తులు చేయడం లేదని, ప్రతి ఒప్పందం కూడా నిర్దిష్ట ప్రణాళికలతోనే కుదుర్చుకున్నామని తెలిపారు. పెట్టుబడిదారుల విశ్వాసం పొందేందుకు ప్రభుత్వం పారదర్శక విధానాలను అనుసరిస్తోందని చెప్పారు. పెట్టుబడుల ప్రకటనలు కేవలం ప్రచార హంగులకే పరిమితం కావని, వాటి అమలు దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా అవగాహన ఒప్పందాలపై కూడా ఆయన వివరణ ఇచ్చారు. మొత్తం 44 ఒప్పందాలు కుదుర్చుకున్నామని, వాటిలో ప్రతి ఒక్కదానికి సంబంధించి అమలు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ఒప్పందాలు కేవలం కాగితాలపైనే కాకుండా, భూమిపైకి దిగే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. సంబంధిత శాఖలు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఒప్పందాల అమలు వేగవంతం చేయాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందని వివరించారు.

విపక్ష సభ్యులు ఒప్పందాల అమలు విషయంలో అనుమానాలు వ్యక్తం చేయడంపై మంత్రి స్పందిస్తూ, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రతి ఒప్పందం పురోగతిని సమీక్షిస్తూ, సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పెట్టుబడులు నిజంగా రాష్ట్రానికి చేరేలా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఇంకా, ఈ ఒప్పందాలపై పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. ప్రజలకు, శాసనసభ సభ్యులకు పూర్తి సమాచారం అందించేందుకు ఈ చర్య తీసుకుంటున్నామని తెలిపారు. శ్వేత పత్రంలో ప్రతి ఒప్పందానికి సంబంధించిన వివరాలు, పెట్టుబడి పరిమాణం, అమలు దశలు, ఉపాధి అవకాశాలు వంటి అంశాలను వెల్లడిస్తామని చెప్పారు. దీంతో ఎలాంటి అపోహలకు తావు ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు.



రాష్ట్ర అభివృద్ధి విషయంలో ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా తెలంగాణను పరిశ్రమల కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు. దావోస్ వంటి అంతర్జాతీయ వేదికలను వినియోగించుకుని రాష్ట్రానికి మేలుచేసే అవకాశాలను సాధించడంలో ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో విపక్షాలు కూడా సానుకూలంగా స్పందించి, రాష్ట్ర ప్రయోజనాల దిశగా సహకరించాలని ఆయన కోరారు.

దావోస్ పర్యటనల ద్వారా వచ్చిన పెట్టుబడులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా పరిశ్రమల విస్తరణ, కొత్త పరిశ్రమల స్థాపన, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాల్లో ఈ పెట్టుబడులు ప్రభావం చూపనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పరిశ్రమలు ఏర్పడే అవకాశముండటంతో ప్రాంతీయ అసమానతలు తగ్గే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

మొత్తం మీద దావోస్ పర్యటన ఫలితాలపై ప్రభుత్వం ఇచ్చిన వివరణతో శాసనసభలో చర్చ మరింత వేడెక్కింది. పెట్టుబడులపై విపక్షాలు వ్యక్తం చేస్తున్న అనుమానాలను నివృత్తి చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాల్సి ఉంది. అయితే, శ్వేతపత్రం విడుదల తర్వాత ఈ అంశంపై మరింత స్పష్టత వచ్చే అవకాశముంది. రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే ఈ పెట్టుబడులు ఎలా అమలవుతాయన్నది ఇప్పుడు కీలక అంశంగా మారింది.

# ఆర్గుల్ పంప్ హౌస్ వద్ద మిషన్ భగీరథ సిబ్బంది ధర్నా

**నిజామాబాద్ జిల్లా 26మార్చి(డీడీ9 వార్త) :**

తమకు రావాల్సిన ఎనిమిది నెలల వేతన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్గుల్ పంప్ హౌస్ వద్ద మిషన్ భగీరథ లైన్మెన్లు, పంప్ ఆపరేటర్లు గురువారం ఆందోళనకు దిగారు. గత ఎనిమిది నెలలుగా జీతాలు అందకపోవడంతో కుటుంబ పోషణ భారమైందని, అప్పులు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిరసనలో భాగంగా జలాల్‌పూర్, బాల్కొండ ప్రాంతాలకు వెళ్లే పంపింగ్‌ను సిబ్బంది నిలిపివేయడంతో ఆయా గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. ఈ సందర్భంగా లైన్మెన్లు బట్టు స్వామి, శ్రవణ్, రాములు, ఉపేందర్ తదితరులు మాట్లాడుతూ.. రేయింబవళ్లు కష్టపడి ప్రజలకు తాగునీరు అందిస్తున్న తమపై ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదన్నారు. తక్షణమే పెండింగ్ నిధులు విడుదల చేసి తమను ఆదుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించే వరకు పంపింగ్ పునరుద్ధరించే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు.



# రోడ్డు ప్రమాదంలో యువతి మృతి మరొకరికి తీవ్ర గాయాలు

**డిడి9 వార్త గుడిహత్నూర్ :**

మండలంలోని సీతాగోంది గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో ఓ యువతి మృతి చేందాగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం నాందేడ్ వెళ్ళుటకు కోల్హారి గ్రామం నుండి అదిలాబాద్ లో ని రైల్వే స్టేషన్ కు కాగ్నే అయోధ్య బాయి ఆమె కూతురు కాగ్నే అశ్విని, కాగ్నే వసంత్ రావ్ , సింధే శ్రావణి ఆటోలో బయలుదేరి వెళ్తుండగా మార్గమధ్యంలో సీతాగోంది గ్రామం వద్ద ఆటో ను వెనుక నుండి అతివేగంగా గుర్తు తెలియని లారీ ఢీ కొనడంతో ఆటో లో ప్రయాణిస్తున్న అశ్విని , వసంత్ రావ్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే స్పందించి అదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి తరలించారు. రిమ్స్ డ్యూటీ డాక్టర్ అశ్విని పరిశీలించి మృతి చెందిందని నిర్ధారించారు.అయోధ్య బాయి, శ్రావణి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. తీవ్ర గాయాల పాలైన వసంత్ రావ్ కు మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ కు తరలించారు. ఆటో డ్రైవర్ సంజీవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ పేర్కొన్నారు.



# ఆన్‌లైన్ గేమింగ్ గ్యాంగ్ అరెస్ట్

**తెలంగాణ బ్యూరో(డీడీ9 వార్త) :**

ఆన్‌లైన్ గేమింగ్.. బెట్టింగ్ దందా చేస్తూ జనం నుంచి కోట్లు కొల్లగొట్టిన గ్యాంగులోని నలుగురిని హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి 6.50లక్షల నగదు, 4 ల్యాప్ టాప్‌లు, 6 మొబైల్ ఫోన్లు, 9 చెక్ బుక్కులు, షెల్ కంపెనీలకు చెందిన 2 స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు. సైబర్ క్రైం డీసీపీ అరవింద్ బాబు కథనం ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన ఓ 24ఏళ్ల యువతికి కొంతకాలం క్రితం సైబర్ క్రిమినల్స్ ఓ వాట్సాప్ మెసేజ్ పంపించారు. తాము చెప్పినట్టుగా వై 1.గేమ్ అనే గేమింగ్/ క్యాసినో ప్లాట్ ఫాంలో చేరి గేమింగ్, బెట్టింగ్ ద్వారా తక్కువ సమయంలోనే లక్షలు సంపాదించుకోవచ్చని అందులో పేర్కొన్నారు. దాంతో ఆశపడ్డ యువతి మొదట చిన్న చిన్న మొత్తాలను ఆ ప్లాట్ ఫాంలో పెట్టింది. వాటిపై లాభాలు వచ్చినట్టుగా చూపించిన కేటుగాళ్లు నగదును విత్ డ్రా చేసుకునే వెసులుబాటును కూడా కల్పించారు. దాంతో వారి వలలో పూర్తిగా చిక్కిన యువతి మొత్తం రూ.30 లక్షలు ఆన్‌లైన్ గేమింగ్/ బెట్టింగ్ యాప్‌లలో పెట్టింది. దీని కోసం తన బ్యాంకు ఖాతాల నుంచి నగదును యూపీఐ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసింది. పెట్టిన డబ్బు పెట్టినట్టు పోతుండగా కుటుంబ అప్పులు తీర్చాలని కూడబెట్టుకున్న డబ్బు మొత్తం ఒడ్డి పోగొట్టుకుంది. ఇటువంటి పరిస్థితుల్లోనే అనుమానాస్పద లావాదేవీలు జరిగాయని నిర్ధారించుకున్న ఆయా బ్యాంకుల అధికారులు ఆ యువతి అకౌంట్లను ఫ్రీజ్ చేశారు. అప్పుడు జరిగిన మోసాన్ని గ్రహించిన బాధితురాలు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పక్కాగా ఆధారాలు సేకరించి హైదరాబాద్‌కు చెందిన రాజేశ్ వెంకటరామన్ , భమిడిపాటి అభిషేక్ , కేరళకు ఆగస్టీన్ విలియమ్స్, గోవాకు చెందిన మన్ మీత్ శర్మ ఎలియాస్ సోనియాలను అరెస్ట్ చేశారు. విచారణలో రాజేశ్ వెంకటరామన్ గుజరాత్‌కు చెందిన రుషబ్ జస్వంత్ రాయ్ గాంధీతో కలిసి వన్ స్టాప్ షాపింగ్ స్టేషన్ ప్రైవేట్ లిమిటెడ్ పేర సంస్థను ప్రారంభించినట్టుగా వెల్లడైంది. ఈ ఇద్దరు కలిసి క్లోజ్ఎక్స్ పే, ట్రస్ట్ లీ పే, అకల్ట్ పే పేర్లతో పేమెంట్ గేట్‌వేలను సృష్టించి ఐఎంపీఎస్, యూపీఐ, క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా లావాదేవీలు మొదలు పెట్టారు. ప్రతీ లావాదేవీపై 2 నుంచి 3 శాతం కమీషన్‌గా తీసుకునే వారు. ఈ క్రమంలో పేమెంట్ గేట్ వే కార్యకలాపాలు జరపటానికి భమిడిపాటి అభిషేక్, ఆగస్టీన్ విలియమ్‌స్‌ను పనిలో పెట్టుకున్నారు. ఇక, ఢిల్లీకి చెందిన ఆగస్టీన్ విలియమ్స్ నకిలీ కంపెనీల పేరుతో 'మ్యూల్ ఖాతాల'ను తెరిచి వాటి కైవేసీ వివరాలను గోవాకు చెందిన మన్ మీత్ శర్మకు పంపేవాడు. అతను వీటిని అభిషేక్ కు పంపించేవాడు. ఇక, గుజరాత్ అహ్మదాబాద్‌లోని సూర్యోదయ బ్యాంకుకు ఈ డాక్యుమెంట్లను అభిషేక్ చేరవేసే వాడు. ఆ బ్యాంక్ అధికారులు 0.75% కమీషన్ తీసుకుని పేమెంట్ గేట్‌వే సేవలను అందించేవారు. గేమింగ్ / బెట్టింగ్ ద్వారా వచ్చే డబ్బు రాజేష్ వెంకటరామన్ నిర్వహించే గేట్‌వేలో డిపాజిట్ అయ్యేది. అతను తన 5 శాతం కమిషన్‌తో పాటు మన్ మీత్ శర్మ వాటాను మినహాయించుకుని మిగితా డబ్బును ఆగస్టీన్ విలియమ్స్ కు పంపించే వాడు. ఇలా నిందితులు ఇప్పటి వరకు రూ.26.7 కోట్ల డబ్బును జనం నుంచి కొల్లగొట్టారు. ప్రస్తుతం పరారీలో ఉన్న ఆగస్టీన్ విలియమ్స్, రుషబ్ జస్వంత్ రాయ్‌ల కోసం గాలింపు ముమ్మరం చేసినట్టు డీసీపీ అరవింద్ బాబు తెలిపారు.

# రైతుల వ్యవసాయ భూములవరకు రోడ్లకోసం పొలంబాట కింద నిధులు కేటాయించండి అధ్యక్షా!

- అసెంబ్లీలో ప్రశ్నించిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్.

**బజార్ హత్నూర్ మార్చి 26:(డిడి 9వార్త ):-**

వ్యవసాయం చేయు రైతుల చేన్ల వరకు రోడ్ల సౌకర్యం కావాలని ఆదిలాబాద్ బిజెపి ఎం ఎల్ ఎ పాయల శంకర్ గురువారం రోజు తెలంగాణ అసెంబ్లీలో సభ అధ్యక్షులు ద్వారా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విజ్ఞప్తి చేశారు. ఈ రోజులలో చేల్లలోకి రైతు పోవాలి అంటే మూడు నాలుగు కిలోమీటర్లు నడవాలి. గతంలాగా ఎడ్ల బండ్లు లేవు, కూలీలు దొరుకుతారు అంటే అది లేదు. రైతులు వ్యవసాయ చేయాలంటే తప్పకుండా ఈ బడ్జెట్లో కనీసం 2000 వేల కోట్లు వ్యవసాయ భూముల వరకు రోడ్లు వేయుట కొరకు కేటాయించాలని తెలిపారు. ఫ్యాక్టరీలకు వెళ్ళాలి అంటే రోడ్లు వేసి ఇస్తారు. ఇతర సౌకర్యం లు కల్పించి ఇస్తారు. వ్యవసాయం అంటే ఇది ఉత్పత్తి రంగం దీనికి కూడా నిధులు ఇవ్వండని కోరారు. పంచాయతీ రాజ్, ఆర్&బి శాఖల వారికి నిధులు కేటాయించ మనటం సరి కాదని ఆ శాఖకు సంబందించిన పలు అభివృద్ధి పనులు దానికి ఉంటాయని అన్నారు. రైతులు అభివృద్ధి చెందాలంటే వ్యవసాయం చేస్తే నే వారి చేల్లవరకు దారులు లేకుంటే ఎలా సాగుబడిసాగుతుంది.పంటలు రైతులు ఎలా పండిస్తారని ప్రశ్నించారు. రైతులపట్ల ప్రభుత్వం ఆలోచన చేయాలనిగతంలో కూడా తాను ఇదే సభలో చెప్పటం జరిగిందని, అప్పుడు మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందన ఇచ్చారు. ఇప్పుడు కూడా తాను చెపుతున్నాను అని తెలిపారు. సానుకూలంగా ముఖ్య మంత్రి స్పందించినప్పుడు రైతుల భూముల వరకు పొలం బాటకు నిధులు ఇవ్వక పోవడం ఆచ్చేర్య కరం అని పేర్కొన్నారు.







# భోస్ర గ్రామంలో రూపాయలు 4 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనుల ప్రారంభం.

**బజార్ హత్నూర్, మార్చి 26 (డిడి 9వార్త ):-**

ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం భోస్ర గ్రామంలో గురువారం రోజు రూపాయలు నాలుగు లక్షల NREGS నిధులతో సీసీ రోడ్డు పనులు సర్పంచ్ సుభాష్, బీజేపీ మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్తో కల్సి ప్రారంభించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ కృషి వల్లే ఈ అభివృద్ధి సాధ్యమైందని గ్రామ ప్రజలకు ఎంపీటీసీ గజానంద్ స్పష్టం చేశారు. బీజేపీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర లో బీజేపీ ప్రభుత్వం వచ్చాకే పల్లెల్లో నిజమైన మార్పుకనిపిస్తోందని. ప్రతిరూపాయి ప్రజల కోసంఖర్చుపెడుతున్నారని తెలిపారు.ప్రతి రూపాయి ప్రజల వరకు చేరుతుందని స్పష్టం చేశారు. గోడం నగేష్ లాంటి నాయకులు ఉన్నంత వరకు భోస్ర గ్రామంలో అభివృద్ధి ఆగదనినాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుభాష్, వార్డ్ మెంబర్ దత్తాత్రి,సూర్యకాంత్, పంచాయతీ కార్యదర్శి శంకర్, సురేష్,ఎ.సంజీవ్,రోహిదాస్,ప్రభాస్, రామ్,,సంజీవ్, పర్సురామ్. మధుకర్, భోస్ర గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముందస్తు శ్రీ రామ నవమి వేడుకలు.

**బజార్హత్నూర్, మార్చి 26(డిడి 9వార్త ):-**

ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలో ఘనంగా ముందస్తు శ్రీ రామ నవమి వేడుకలు నిర్వహించారు. గురువారం రోజు సీతారామ లక్ష్మణుల ఉత్సవ విగ్రహం లు పల్లకిలో ఉంచి పూజలు చేసిన తదనంతరం గ్రామంలో వీదుల గుండా, ప్రధాన కూడల్లలో శోభాయాత్రగా ఊరేగించారు.ఈ సందర్భంగా శ్రీ రామ జయ రామ జయ జయ రామ, జై శ్రీ రామ్, జై హనుమాన్ అంటూ భక్తులు ఉత్సాహంతో పాల్గొన్నారు.హనుమాన్ స్వామి దీక్ష చేపట్టిన పిల్లలు, పెద్దలు పలువురు గ్రామస్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ నామ స్మరణలు, భజనలు చేశారు.






# బోథ్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వామన్ రావు దేశ్పాండే

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మార్చ్ 26 (డి డి 9):-**

బోథ్ బార్ అసోసియేషన్ 202627 సంవత్సరానికి సంబంధించి ఎన్నికలు, ఎన్నికల ఆఫీసర్ న్యాయవాది అంగద్. కేంద్రే ఆధ్వర్యంలో జరిగాయి .అనంతరం కొత్తగా ఎన్నుకోబడ్డ బార్ అసోసియేషన్ బాడీని ప్రకటించడం జరిగింది.అధ్యక్షుడిగా వామన్ రావు దేశ్పాండే,ఉపాధ్యక్షుడిగా దమ్మపాల్, సెక్రటరీగా ఠాకూర్ రూపేందర్,జాయింట్ సెక్రటరీ గా గంగా సాగర, కోశాధికారి గా కుమ్మరి విజయ్, స్పోర్ట్స్ సెక్రెటరీగా జమీర్ ఖాన్ ను ఎన్నుకోవడం జరిగింది. బోథ్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వివేక్ సింగ్, హరీష్,మహేష్,సందేశ్,లు పాల్గొన్నారు.



# తిర్మలాపూర్ లో పశువులకు ఉచిత టీకాలు పంపిణీ

**నిజామాబాద్ పోతంగల్ మార్చ్ 26:(డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం తీర్మలాపూర్ గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పశు వైద్య పశు సంవర్ధక కోటగిరి శాఖ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ సైదవ్వ అధ్యక్షతన గ్రామంలో పశువులకు గాలి కుంట వ్యాధి నిరోధక ఉచిత టీకాలను పంపిణీ చేశారు.ఆవు,గేదె జాతి 3 నెలల పై బడిన పశువులకు 102 అవు గేదెలను ఉచిత టీకాలు వేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సైదవ్వ,ఉప సర్పంచ్ సంజీవ్ పటేల్, పశువైద్యులు Dr సురేష్ కుమార్,సిబ్బంది సుధీర్ గౌడ్,అటెండర్లు భాస్కర్,సతీష్గోపాల మిత్ర రియాజ్ పశుమిత్ర రాజేశ్,నాయకులు గోపాల్,పశు పెంపకందార్లు పాల్గొన్నారు



# అభివృద్ధి పనులు ప్రారంభించిన బోథ్ గ్రామ సర్పంచ్. కుర్మే అన్న పూర్ణ మహేందర్

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మార్చ్ 26 (డి డి 9):**

బోథ్ ఓల్డ్ వాటర్ ట్యాంక్ నుండి.. మైసమ్మ కాలనీ. న్యూకాలని.పిప్పల దారి వెళ్లే దారి లో కలవర్ట్ కుంగి పోవడం ప్రజలకు చాలా ఇబ్బందిగా మారింది.ఇట్టి విషయం వార్డు సభ్యులు సర్పంచ్ గారికి విన్నపం చేయడం జరిగింది.. కలవర్ట్ వలన ప్రజలు చాలా ఇబ్బందిగా మారింది అని చెప్పడం తో వెంటనే స్పందించి అక్కడ సీసీ కలవర్ట్ నిర్మాణం చేయడం జరుగుతుంది. తొందరగా పూర్తి చేస్తామని. ప్రజలకు హామీ ఇచ్చారు... ఉప సర్పంచ్ విజయలక్ష్మిరెడ్డి.. ఆత్మ ఛైర్మెన్ రాజు యాదవ్.. మాజీ డైరెక్టర్ ఉమేష్ గారు వార్డు సభ్యులు.. ఉమాగిరీష్.. షాకీర్... గిరిజ బాయి సంతోష్.. కార్పే శ్రీనివాస్.. తిరుపతి... నాయకులు.. మెరుగు దాస్ గారు.. అచ్యుత్ రెడ్డి.. సన్నీ రెడ్డి. పోత రెడ్డి. కాలని వాసులు



# కల్లు గీత కార్మికుల కుటుంబాల ఆశాజ్యోతి.... కామ్రేడ్ ధర్మ భిక్షం

**నిజామాబాద్ కోటగిరి/ పోతంగల్ మార్చి 26 (డిడి9 వార్త ):**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలకేంద్రంలోతెలంగాణ రాష్ట్ర గీతా పని వారల సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ ధర్మ బిక్షం 15వ వర్ధంతి కోటగిరి గీత పరిశ్రమ సహకార సంఘం భవనంలో గురువారం కల్లుగీత కార్మికులు గౌడ కులస్తులు ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గీతా పని వారల సంఘం రాష్ట్ర కార్యదర్శి విట్టల్ గౌడ్ మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల కుటుంబాల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు కామ్రేడ్ ధర్మ బిక్షం కల్లు సొసైటీలు ఏర్పాట్లు, గీత కార్మికులకు టిఎఫ్ టి లైసెన్సులు, వృద్ధులకు వృద్ధా పెన్షన్లు,వన పెంపకానికి భూముల కోసం పోరాడిన మహనీయుడు గీత వృత్తిదారుల కోసం తెలంగాణ రాష్ట్ర గీతా పని వాళ్ళ సంఘం స్థాపించిన నాయకుడు తుది శ్వాస ఉన్నంతవరకు గీత కార్మికుల కుటుంబాల కోసమే పోరాడిన మహా నాయకుడు కామ్రేడ్ ధర్మ బిక్షం వారి ఆశయ సాధనకై కల్లుగీత కార్మికులందరూ కృషి చేయాలని వారు చూపిన పోరాట బాటలోనే నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోటగిరి టిసిఎస్ అధ్యక్షులు డి శంకర్ గౌడ్ గీత పనివార్ల సంఘం మండల నాయకులు బి వెంకట్ గౌడ్ శ్రీధర్ గౌడ్ రాజా గౌడ్ నరేష్ గౌడ్ గీతా కార్మికులు ఏ శ్రీనివాస్ గౌడ్ సాయి కృష్ణ గౌడ్ టి శ్రీనివాస్ గౌడ్ ఎం మొలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు



# బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏనుగు లక్ష్మారెడ్డి

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మార్చ్ 26 (డి డి 9):-**

నేరడిగొండ మండలంలోని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్ గారి కార్యాలయంలో నూతనంగా నియమితులైన జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు లక్ష్మారెడ్డి. గారిని నియమించినందుకు ఆడే గజేందర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగినది. తనపై ఉంచిన నమ్మకాన్ని తూచా తప్పకుండా పాటిస్తానని ఏనుగు లక్ష్మారెడ్డి , అన్నారు. ఈ సందర్భంగా బోత్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే. గజేందర్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని, అందులో భాగంగానే ఏనుగు లక్ష్మారెడ్డి గారిని కాంగ్రెస్ పార్టీ గుర్తించి అదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించడం జరిగిందని ఆయన అన్నారు ,ఆయన వెంట నాయకులు , కార్యకర్తలు పాల్గొనారు



# జాతీయ స్థాయి అథ్లెటిక్స్ లో అండర్ 14 లో ఆడి బంగారు పథకం



- **సాధించిన జాతర్ల మోడల్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థి కొట్నాక్ జాకేష్.**

**బజార్ హత్నూర్, మార్చి, 26:(డిడి 9వార్త ):-**

ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని జాతర్ల గ్రామంలో గల మోడల్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థి కోట్నాక్ జాకేష్ ప్రతిభ కనబరిచారు... అథ్లెటిక్స్ లో అండర్ 14 లో ఆడి బంగారు పతకాన్ని సాధించాడు.. ఈ సందర్భంగా జాకేష్ పాఠశాల హెచ్. యం కిషన్ రెడ్డి సహకారం ...కోచ్ సాహుల్ చక్కటి శిక్షణ తాను బంగారు పతకాన్ని సాధించేలా చేశాయని...ముందు ముందు అంతర్జాతీయ స్థాయిలో ఆడి రాష్ట్ర,దేశ కీర్తిని పతాక స్థాయిలో నిలబెట్టాలనేది తన లక్ష్యం అన్నారు..హెచ్.యం.మాట్లాడుతూ... ఈ మా క్రీడా పాఠశాల నుండి విద్యార్థులు క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరచి...జాతీయ స్థాయిలో నిలవడం శుభపరిణామమని విద్యార్థులకు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు...కోచ్ సాహుల్ మాట్లాడుతూ... నేను పంజాబ్ రాష్ట్రం నుండి ఈ పాఠశాలకు కోచ్ గా రావడం జరిగింది అని...ఇక్కడి విద్యార్థుల్లో చాలా క్రీడా ప్రతిభ దాగి ఉందని... వారిని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆడించి రాష్ట్ర ,దేశ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేస్తున్నానని..ఇందుకు పాఠశాల హెచ్ .యం కిషన్ రెడ్డి సార్ ,వార్డెన్ కృష్ణా రావు సార్ , జిల్లా అథ్లెటిక్స్ సెక్రటరీ రాజేష్ సార్ లు పూర్తి సహకారం అందిస్తున్నారని అన్నారు.విద్యార్థి తండ్రి కోట్నాక్ జంగు మాట్లాడుతూ... తన విద్యార్థి దశలో జాతీయ స్థాయిలో ఒక్కసారైనా ఆడాలని కలగన్నాను..కానీ నా కల నెరవేరలేదు అని...ఇప్పుడు నా కుమారుడు జాతీయ స్థాయిలో అథ్లెటిక్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరచి అండర్ 14 లో బంగారు పతకం సాధించడం తో ....తన కల తన కుమారుని ద్వారా నెరవేరిందని... ఆనందం వ్యక్తం చేస్తున్నాడు..



# పంజేష కాలనీ వాసుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన . బోథ్ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మార్చ్ 26 (డి డి 9):-**



ఈరోజు బోథ్ గ్రామ పంచాయతీ లో స్థానిక పంజేష కాలానికి చెందిన పలువురు కాలనీ లోని డ్రైనేజీ,సిసి రోడ్డు, త్రాగునీటి సమస్యలను తెలపడంతో బోథ్ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ గారు సానుకూలంగా స్పందించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా తీర్చుతానని హామీ ఇవ్వడం జరిగింది. అనునిత్యం ప్రజల సేవలో ఉంటూ సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూంఢ్రు విజయలక్ష్మి, వార్డు సభ్యులు షేక్ షాకీర్, కరిపె శ్రీనివాస్, లతో పాటు కాలనీవాసులు షేర్ ఖాన్, బేబీ, శన్ను, తదితరులు పాల్గొన్నారు



## కోటగిరిలో అనుమతులు లేని రైస్ మిల్ లను వెంటనే నిలిపివేయాలి బిజెపి నాయకులు

**నిజామాబాద్ పోతంగల్ మార్చి 26 (డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని గురువారం రోజున బాన్సువాడ నియోజకవర్గ బిజెపి నాయకుడు కోనేరు శశాంక్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి జాయింట్ కలెక్టర్ కిరణ్ కుమార్ గారిని కలిసి వినతిపత్రం ఇచ్చారు కోటగిరి గ్రామం నుండి ఎత్తొండ గ్రామానికి వెళ్లే దారిలో వాగు దాటిన తర్వాత కుడివైపున ఉన్నటువంటి రైస్ మిల్ ఎటువంటి అనుమతులు లేకుండా అదే విధంగా పక్కన ఉన్నటువంటి రైతుల నుండి ఎన్ ఓ సి తీసుకోకుండా నిర్మాణం చేస్తున్నారు మేము ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఆయన దానిపై విచారణ చేసి ఎటువంటి చర్య తీసుకోకపోగా మళ్లీ ఆ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది కావున ఇది మీ దృష్టికి తీసుకురావడం జరిగింది ఇక్కడ నిర్మాణం చేపట్టడం వలన రోడ్డు చిన్నదిగా ఉండి పార్కింగ్ స్థలం లేకపోవడం వల్ల తరచుగా యాక్సిడెంట్స్ అవుతున్నాయి అందువల్ల ఈ నిర్మాణం పై చర్య తీసుకోవాలి ఇంకా కోటగిరి మండలంలో అనేక రైస్ మిల్లు పర్మిషన్ లేకుండా నిర్మాణం చేపడుతున్నారు వాటిపై కూడా సమీక్షించి చర్య తీసుకోవాలి ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ నాయకుడు కోనేరు శశాంక్ ,జిల్లా నాయకుడు దొరబాబు ,ప్రశాంత గౌడ్, ప్రకాష్ పటేల్ ,మండల అధ్యక్షుడు నవీన్,అంబేం సర్పంచ్ గంగాధర్ ,మామిడి శీను రమేష్ సాయిలు , కార్యకర్తలు పాల్గొన్నారు



## ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేక దృష్టి సాధించాలి

- **బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో**

**నిజామాబాద్ కోటగిరి పోతంగల్ మార్చ్ 26(డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం ఎత్తు ఉండ గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందించిన పాఠ్యం, పాఠశాల కార్యకలాపాలను తనిఖీ చేయడానికి బోధన్ సబ్ కలెక్టర్‌తో సహా ప్రభుత్వ అధికారులు కోటగిరి మండలం, ఎతోండ గ్రామంలోని MPUPS కి అధికారికంగా సందర్శించిన వివరాలను తెలియజేస్తుంది. రికార్డుల తనిఖీ: సిబ్బంది మరియు విద్యార్థుల హాజరు రిజిస్టర్లను సమీక్షించి, విద్యార్థుల గైర్హాజరును తగ్గించమని ఆదేశాలు జారీ చేయబడ్డాయి. 6వ తరగతి చివరి దశ పరీక్ష పత్రాలను పరిశీలించగా, విద్యార్థుల పఠన, రచన నైపుణ్యాలు అసంతృప్తికరంగా ఉన్నట్లు వెల్లడైంది. ఉపాధ్యాయుల ఆదేశాలు: పీరియడ్ ప్లాన్ ఆధారంగా, వెనుకబడిన విద్యార్థులపైనా మరియు ఉపాధ్యాయ సహాయక బృందంలో ఉన్నవారిపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించడమైనది.అభ్యసన ఫలితాలను మెరుగుపరచడానికి ఉపాధ్యాయ సహాయక బృందం విద్యార్థులపై అదనపు శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ గంగాధర్, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .



## బోధన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

**నిజామాబాద్ పోతంగల్ మార్చి 26 (డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లాపోతంగల్ మండల కేంద్రంలోని హంగర్గ గ్రామంలో గురువారం బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో బీర్కూర్ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో హంగర్గ లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 102 మందికి పరీక్షలు చేయగా వీరిలో మోతిబిందు ఉన్న 22 మందికి ఆపరేషన్ కొరకు బోధన్ కి పంపడం జరిగిందని కంటి వైద్య సహాయకులు అజయ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో .భీర్కూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతాలే రమేష్ .సర్పంచ్ ఉదయ్ భాస్కర్. హనుమంతు .లైన్స్ క్లబ్ క్యాంప్ ఇంచార్జ్ హనుమంతరావు పటేల్. గ్రామ యువకులు దొంతుల బాలన్న గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సెన్సస్–2027 దశ–1 గృహ జాబితా కార్యక్రమంపై శిక్షణ ముగింపు సమావేశం






**కామారెడ్డి, మర్చి 26(డిడి9 వార్త):**

సెన్సస్-2027లో భాగంగా నిర్వహించనున్న దశ-1 గృహ జాబితా, గృహ గణన కార్యక్రమం పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.2026 మే 11 నుండి గృహ జాబితా, గృహ గణన కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమగ్ర శిక్షణ అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా జిల్లా, ఉపజిల్లా అధికారులు, ఛార్జ్ అధికారులు, ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ ట్రైనర్లు తదితరులకు గత మూడు రోజులుగా అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. సెన్సస్-2027 పనుల్లో ప్రతి అధికారి పూర్తి అవగాహనతో పనిచేయాలని, ముఖ్యంగా యాప్‌ల వినియోగం మరియు గృహ గణనలో ఉండే 34 ప్రశ్నలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండడం అవసరమని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.





## ఫర్నిచర్ రంగంలో యువతకు శిక్షణ

- **ఉద్యోగాలకు మరో మంచి అవకాశం**

**కామారెడ్డి, మర్చి 26(డిడి9 వార్త):**

ఫర్నిచర్ రంగంలో యువతకు శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు అదనపు కలెక్టర్ మధుమోహన్ తెలిపారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో స్కిల్ ఇండియా కార్యక్రమం కింద హైదరాబాద్‌లో ఫర్నిచర్ రంగంలో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు.10వ తరగతి ఉత్తీర్ణత కలిగి 16 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. మూడు నెలల పాటు ఇన్‌స్టాలేషన్ మరియు మెషీన్ ఆపరేషన్స్‌లో శిక్షణ ఇవ్వబడుతుందని, కోర్సు ఫీజు రూ.5,000 మాత్రమేనని పేర్కొన్నారు.ఈ శిక్షణ ఎఫ్.ఎఫ్.ఎస్.సి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఎన్.ఎస్.టి.ఐ అంబర్‌పేట్, హైదరాబాద్ కేంద్రంలో నిర్వహించబడుతుంది. శిక్షణ పూర్తి చేసిన వారికి మల్టీనేషనల్ కంపెనీలలో ఆరు నెలల అప్రెంటీస్‌షిప్ అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు. కామారెడ్డి జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ సూచించారు. మరిన్ని వివరాల కోసం 7673976699 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మధుమోహన్ ఛాంబర్‌లో టాలెంట్ మేనేజర్ పి.అనవిలాసిని, శిక్షకుడు విశ్వనాధ మోహన్ కలిసి శిక్షణకు సంబంధించిన కరపత్రాన్ని అందజేశారు.





## నేటి నుండి కల్లూర్‌లో హరినామ సంబరాలు

- **వారం రోజుల పాటు భక్తి సాగరంలో మునిగితేలనున్న భక్తులు**

**నిజామాబాద్ పోతంగాల్ మార్చ్ 26(డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం కల్లూర్ గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామస్తులందరి సహకారంతో స్థానిక శ్రీ హనుమాన్ మందిర ప్రాంగణంలో "అఖండ హరినామ సప్తహ" మహోత్సవాన్ని అత్యంత అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. మార్చి 26 గురువారం నుంచి ప్రారంభమైన ఈ భక్తి సంబరం ఏప్రిల్ 2 గురువారం వరకు కన్నుల పండువగా కొనసాగనుంది.ఈ ఏడు రోజుల పాటు గ్రామంలోని మారుతీ మందిరం ఆధ్యాత్మిక చైతన్యంతో పులకించనుంది. ఉదయం నుండే భక్తులు భజన కీర్తనలతో, కోలాటాలతో స్వామివారిని అర్చిస్తూ గ్రామంలో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చారు. సప్తహలో భాగంగా ప్రతిరోజూ వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సామూహిక భజనలు మరియు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. కల్లూర్ గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో కలిసి భక్తి పారవశ్యంలో మునిగి తేలుతూ, ఊరు వాడ ఏకమై హరినామ స్మరణలో ఓలలాడుతున్నారు. ఈ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తుండటంతో కల్లూర్ గ్రామం ఒక దివ్య క్షేత్రంగా విరాజిల్లుతోంది.



## లింగుపల్లిలో ఇందిరమ్మ ఇళ్లు, అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి, మర్చి 26(డిడి9 వార్త):**

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం లింగుపల్లి గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించడంతో పాటు గ్రామ సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అలాగే అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సమీక్షించిన కలెక్టర్, నిర్మాణ పనులను వేగంగా మరియు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గృహ ప్రవేశానికి పూర్తయిన లబ్ధిదారుల ఇళ్లను వచ్చే నెల 6వ తేదీన ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎర్రోళ్ల మల్లవ్వ శివ, పెద్దోళ్ల చంద్రకళ, పెద్దవ్వ, కవిత నిర్మించుకుంటున్న ఇళ్ల పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేసి నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. తరువాత అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడి చిన్నారులతో ముచ్చటిస్తూ వారి ఆరోగ్యం, సంక్షేమంపై వివరాలు తెలుసుకున్నారు. ఒక చిన్నారిని ఎత్తుకొని ప్రేమగా పలకరించారు. అంగన్వాడి కేంద్రంలోని మెనూను పరిశీలించి, స్టోర్‌రూమ్‌ను తనిఖీ చేసి సరుకుల నాణ్యతను పరిశీలించారు. అలాగే గుడ్ల బరువు, నాణ్యతను కూడా తనిఖీ చేసి పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీడీ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, ఏడీఎల్ డీఆర్‌డీఓ విజయలక్ష్మి, సంబంధిత మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.











# బ్యాంకింగ్ సేవల పురోగతిపై డీసీసీ/డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి, మర్చి 26(డిడి9 వార్త):**

జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్ష తన కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డిసెంబర్-2025 త్రైమాసికానికి సంబంధించిన డీసీసీ/ డీఎల్ఆర్సీ సమావేశం గురువారం నిర్వహించారు. జిల్లాలో బ్యాంకింగ్ సేవలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించేందుకు ఈ సమావేశం జరిగింది. ఇందులో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.సభలో గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు పరిస్థితిని సమీక్షించారు. 30 డిసెంబర్ 2025న జరిగిన సమావేశంలో ఆమోదించబడిన అంశాలపై తీసుకున్న చర్యల నివేదికను పరిశీలించి అనేక రంగాల్లో పురోగతి నమోదైనట్లు గుర్తించారు. వ్యవసాయ రంగంలో పంట రుణాలు, టర్మ్ రుణాలు, మౌలిక సదుపాయాల రుణాల మంజూరు మరియు పునరుద్ధరణను వేగవంతం చేయాలని బ్యాంకులకు సూచించారు. ఎంఎస్ఎంఈ రంగంలో పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి రుణ మంజూరును మెరుగుపరచాలని పేర్కొన్నారు. స్వయం సహాయక బృందాల బ్యాంక్ అనుసంధానం కింద ఎసిపి ల అమలు పురోగతిని సమీక్షించారు. ఎస్సెచ్జి రుణాలకు సంబంధించిన ఎంపిఎ ఖాతాల రికవరీ కోసం సంయుక్త చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల పథకాల కింద యూనిట్ల స్థాపనలో లక్ష్యాలను చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మత్స్య, పశుసంవర్ధక రంగాలకు సంబంధించిన కిసాన్ క్రెడిట్ కార్డు రుణ దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిష్కరించాలని బ్యాంకులకు సూచించారు. డీసీసీ/డీఎల్ఆర్సీ సమావేశాలకు బ్యాంక్ కంట్రోలర్ల హాజరు తప్పనిసరి అని స్పష్టం చేశారు.వార్షిక రుణ ప్రణాళిక 2025-26 లక్ష్యాలను చేరుకునేందుకు బ్యాంకులు మరింత కృషి చేయాలని, ప్రాధాన్యతా రంగాలకు రుణ ప్రవాహాన్ని పెంచాలని, పెండింగ్ దరఖాస్తులు మరియు NPA ఖాతాల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని సూచించారు. బ్యాంకులు తమ డేటాను సకాలంలో సమర్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.అన్ని శాఖలు, బ్యాంకులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఆర్థికాభివృద్ధిని బలోపేతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్



మధు మోహన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, బ్రాంచ్ మేనేజర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాగ్రత్తలతోనే వడదెబ్బకు అడ్డుకట్ట

- **డీఎంహెచ్‌వో రాజశ్రీ**

**నిజామాబాద్ జిల్లా 26మార్చి(డీడీ9 వార్త) :**



జిల్లాలో రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వడదెబ్బ బారిన పడకుండా ఉండవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ సూచించారు. వేసవిలో శరీర ఉష్ణోగ్రత అకస్మాత్తుగా పెరగడం, తలనొప్పి, నాలుక ఎండిపోవడం, స్పృహ కోల్పోవడం వంటివి వడదెబ్బ లక్షణాలని, ఇలాంటి సమయాల్లో బాధితులను వెంటనే నీడలోకి చేర్చి తడిగుడ్డతో శరీరాన్ని తుడవాలని పేర్కొన్నారు. వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ ద్రావణం తాగించి వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని కోరారు. ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలోకి వెళ్లకూడదని, తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్తే గొడుగు, టోపీ, రుమాలు ధరించడంతో పాటు తెల్లని కాటన్ వస్త్రాలు వాడాలని సూచించారు. వడదెబ్బ నివారణకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని, క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులను అందుబాటులో ఉంచామని డీఎంహెచ్‌వో తెలిపారు. అన్ని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేశామని, అంగన్వాడీలు, బస్ డిపోలు, పంచాయతీల్లోనూ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఉపాధి హామీ కూలీలు ఎండ వేళల్లో పనులకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, పని ప్రదేశాల్లో టెంట్లు, తాగునీరు ఉండేలా చూడాలని ఆదేశించారు. అత్యవసర సహాయం కోసం జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నంబర్ 9390653969ను సంప్రదించాలని, శీతల పానీయాలకు బదులు కుండలోని నీరు, రాగిజావ, నిమ్మరసం వంటివి తీసుకోవాలని ఆమె జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# వైద్య సేవల్లో అలసత్వం వహిస్తే చర్యలు: డీఎంహెచ్‌వో రాజశ్రీ

**నిజామాబాద్ జిల్లా 26మార్చి(డీడీ9 వార్త) :**

వైద్యులు, సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ ఆదేశించారు. నిజామాబాద్ నగరంలోని అర్సపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలు, టీహబ్ శాంపిల్స్ సేకరణ ప్రక్రియను ఆమె నిశితంగా పరిశీలించారు. అనంతరం ఒపి, ఐపి రిజిస్టర్లను, గర్భిణీ స్త్రీలకు అందుతున్న మాతా శిశు ఆరోగ్య సేవలను, వివిధ పథకాలకు సంబంధించిన ఆన్‌లైన్ నమోదు విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో జరిగిన సమావేశంలో డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. ప్రతిరోజూ విధులకు సక్రమంగా హాజరు కావాలని, విధి నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని హెచ్చరించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తమకు కేటాయించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. ప్రతిరోజూ జీవనశైలి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, వాటిని వైద్యాధికారి లాగిన్‌లో నమోదు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులను మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్ర ఆసుపత్రికి రిఫర్ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ నవ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హజ్ యాత్రికులకు టీకాల పంపిణీ ప్రారంభం

**నిజామాబాద్ జిల్లా 26మార్చి(డీడీ9 వార్త) :**

హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు తమ ఆరోగ్యం పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నగరంలోని అర్సపల్లి బసేరా ఫంక్షన్ హాల్‌లో హజ్ యాత్రికులకు వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. యాత్రకు వెళ్లే వారికి ముందస్తుగా ఓరల్ పోలియో, మేనింగో కోకల్ పాలిసాకరైడ్ మరియు ఇనాక్టివేటెడ్ ఇన్ఫ్లుయెంజా వంటి వ్యాక్సిన్లను సుమారు 320 మంది యాత్రికులకు అందజేసినట్లు తెలిపారు. అంతర్జాతీయ ప్రయాణాల దృష్ట్యా అంటువ్యాధుల బారిన పడకుండా ఈ టీకాలు ఎంతో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, హజ్ కమిటీ అధ్యక్షుడు మౌలానా షేక్ ఇస్మాయిల్ ఆర్.పి., ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఆజార్ ఫారూఖీ, ముఫ్తీ రయీస్ మిన్హాజ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నసీరుద్దీన్ పాల్గొన్నారు. అలాగే జాయింట్ సెక్రటరీలు మౌలానా సమీయుల్లా, హమీద్ అలీ, సయ్యద్ అబ్దుల్లా, మహమ్మద్ అఫ్జలుద్దీన్, కోశాధికారి వాసి అహ్మద్ ఖాన్, సయ్యద్ ముబాషీర్, ఇమ్రాన్ షరీఫ్, మహమ్మద్ సిద్ధిఖీ తో పాటు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బంది మరియు హజ్ యాత్రికులు పాల్గొన్నారు.



# ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర కమిటీలో సిరికొండ వాసులకు పెద్దపీట

**నిజామాబాద్ జిల్లా 26మార్చి(డీడీ9 వార్త) :**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 24, 25 తేదీల్లో నిర్వహించిన అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ప్రథమ రాష్ట్ర మహాసభలు ఉత్సాహపూరిత వాతావరణంలో ముగిశాయి. ఈ మహాసభల్లో సిరికొండ మండలానికి చెందిన ముగ్గురు నాయకులకు రాష్ట్ర కమిటీలో కీలక బాధ్యతలు దక్కినట్లు నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇ. రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన పి. రామకృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వగా, అదే గ్రామానికి చెందిన బి. కిషోర్ మరియు రావుట్ల గ్రామానికి చెందిన ఈ. రమేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎంపికయ్యారు. గత 30 ఏళ్లుగా సంఘం అభివృద్ధి కోసం, వ్యవసాయ కూలీల సమస్యలపై పి. రామకృష్ణ నిరంతరం పోరాటాలు చేస్తున్నారని రమేష్ పేర్కొన్నారు. భూ పోరాటాలు, ప్రజా సమస్యలపై అంకితభావంతో పనిచేస్తున్న వీరి ముగ్గురి క్రియాశీలక పాత్రను గుర్తించి రాష్ట్ర నాయకత్వం ఈ బాధ్యతలను అప్పగించిందని వివరించారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ కార్మికుల హక్కుల సాధన కోసం, సంఘం బలోపేతం కోసం మరింత ఉధృతంగా ఉద్యమాలను నిర్మిస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

# రోడ్డు భద్రత.. అందరి బాధ్యత

**బోధన్, నిజామాబాద్ జిల్లా 26మార్చి(డీడీ9 వార్త) :**

రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యతని ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ అన్నారు. జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎడపల్లి మండలం మంగల్‌పాహాడ్ చౌరస్తా వద్ద వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. అతివేగం, అజాగ్రత్త వల్లే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాహనం నడిపే సమయంలో ఏమరపాటుగా ఉండవద్దని ఎస్ఐ హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్టు పెట్టుకోవాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండటం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.




# సేంద్రియ సాగుతోనే ఆరోగ్యం : సంఘం ప్రత్యేక అధికారి శ్రీనివాస్

**బోధన్, నిజామాబాద్ జిల్లా 26మార్చి(డీడీ9 వార్త) :**

రైతులు రసాయనిక ఎరువులను పక్కనపెట్టి, సేంద్రియ ఎరువుల వాడకం వైపు మొగ్గు చూపాలని నిజామాబాద్ జిల్లా సాలూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం సంఘ ఆవరణలో నిర్వహించిన అర్ధ సంవత్సర మహాజన సభకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రసాయనిక ఎరువుల వాడకం వల్ల పండించే పంటలు విషతుల్యమవుతున్నాయని, తద్వారా ప్రజలు క్యాన్సర్ వంటి భయంకర వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రైతు సేంద్రియ పద్ధతుల్లోనే సాగు చేస్తామని సభలో ప్రతిజ్ఞ చేయించారు. లాభదాయకమైన పామాయిల్ సాగుపై రైతులు దృష్టి సారించాలని, ఇందుకు ప్రభుత్వం డ్రిప్ పరికరాలపై 80 నుంచి 100 శాతం వరకు సబ్సిడీ అందిస్తోందని వివరించారు. సాగు ఖర్చుల కింద ఎకరాకు రూ. 40 వేల నుంచి రూ. 45 వేల వరకు రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఇన్చార్జ్ సీఈఓ సంజీవ్ సంఘం యొక్క జమా ఖర్చుల వివరాలను రైతుల ముందుంచారు. మొక్కజొన్న కొనుగోలు నిబంధనలను సవరించి, రైతులు పండించిన మొత్తం దిగుబడిని కొనుగోలు చేయాలని సభలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ చైర్మన్ అల్లె జనార్ధన్, వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి, మాజీ సీఈఓ బసవంత్ రావు, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.




# సేవా కార్యక్రమాలతో గ్రామాలు అభివృద్ధి

**నిజామాబాద్ జిల్లా 26మార్చి(డీడీ9 వార్త) :**

విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడే సమాజంపై అవగాహన పెరుగుతుందని జాగిర్యాల్ గ్రామ సర్పంచ్ గడల ప్రసాద్ పేర్కొన్నారు. భీమ్‌గల్ మండలంలోని మండలంలోని జాగిర్యాల్ గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరాన్ని గురువారం ఆయన కళాశాల ప్రిన్సిపాల్ డి.హెచ్.సతీష్, వీడీసీ సభ్యులు, వార్డు సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వారం రోజుల పాటు తమ గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సేవ కార్యక్రమాల కోసం తమ గ్రామాన్ని ఎంచుకున్నందుకు విద్యార్థులకు, అధ్యాపక బృందానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను గ్రామ ప్రజలకు వివరించి వారిలో మార్పు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పడగల సుదర్శన్, ఉప సర్పంచ్ రాజేశ్వర్, అధ్యాపక బృందం, వార్డు సభ్యులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# లక్ష్యసాధనతోనే ఉన్నత శిఖరాలకు

**నిజామాబాద్ జిల్లా 26మార్చి(డీడీ9 వార్త) :**
విద్యార్థులు తమ విద్యా జీవితంలో గడించిన జ్ఞానం, నైపుణ్యాలను భవిష్యత్తులో సమర్థంగా వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆర్మూర్ సమీపంలోని చెపూర్ క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి, కరెస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్ ఆకాంక్షించారు. కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ది లెగసీ2026 పేరుతో నిర్వహించిన ఫేర్‌వెల్ పార్టీ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానం సరిపోదని, సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, కృషితో ముందుకు సాగి తల్లిదండ్రులు, గురువుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కట్కం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు విలువలూ పాటిస్తూ సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ప్రేరణనిచ్చారు. అనంతరం సీఎస్ఈ విభాగం హెడ్ లక్ష్మణ్ మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కొత్త టెక్నాలజీలను నేర్చుకోవాలని, ప్రోగ్రామింగ్ స్కిల్స్, ప్రాబ్లమ్ సాల్వింగ్ అబిలిటీపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎంబీఏ విభాగాధిపతి సుధాకర్, ఏఓ బి. నరేందర్, టీపీఓ సునీల్ తదితరులు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, డైరెక్టర్ వీరేందర్, వివిధ విభాగాల అధిపతులు సుభాష్, రాజకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య : ఎంఈవో ఆంధ్రయ్య



**నిజామాబాద్ జిల్లా 26మార్చి(డీడీ9 వార్త) :**
ప్రభుత్వ పాఠశాలలు నేడు కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని కమ్మర్ పల్లి మండల విద్యాశాఖ అధికారి ఎన్.ఆంధ్రయ్య పేర్కొన్నారు. మండలంలోని చౌట్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఆయన ప్రీప్రైమరీ తరగతులను రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫాంలు, బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడుతున్నాయని, 202627 విద్యా సంవత్సరానికి గాను గ్రామస్తులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ప్రైవేట్ సంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా అర్హులైన ఉపాధ్యాయులతో ఉత్తమ బోధన అందుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు పెంట రమ, ఉపాధ్యాయులు మారుతి, అశోక్, గంగా కిషన్, శ్రావణి, మౌనిక, నిహారిక, సి.ఆర్.పి. అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామనవమి వేళ మద్యం విక్రయాలు నిషిద్ధం:సీపీ సాయి చైతన్య

**నిజామాబాద్ జిల్లా 26మార్చి(డీడీ9 వార్త) :**
శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం మద్యం దుకాణాలను మూసివేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలోని అన్ని వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు, కల్లు దుకాణాలు, క్లబ్బులు ఈ నిబంధనను పాటించాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968, సెక్షన్ 20(1) ప్రకారం ఈ ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. తేదీ 27 ఉదయం 6 గంటల నుంచి 28 ఉదయం 6 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా మద్యం విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని సీపీ ఆదేశించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం విక్రయాలు జరిపితే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.



# కన్నుల పండువగా ఎదుర్కోలు

- దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలంలో ఘనంగా శ్రీ సీతారాముల ఎదురు కోలు మహోత్సవం
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- దివ్య దర్శనంతో భక్తి పరవశం
- పుష్పాల అలంకరణలతో అందంగా ఆలయం
- మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నినాదం
- "సీతమ్మ తల్లి గొప్పకాదు కాదు... రామయ్య తండ్రి గొప్ప" అంటూ పండితుల వ్యాఖ్యలు
- ధర్మం, కుటుంబ విలువల గొప్పతనం వివరించిన పండితులు
- పూజలు, హోమాలు, హారతులతో వైభవంగా ఉత్సవం
- చిన్నా పెద్దా తేడా లేకుండా పాల్గొన్న భక్తులు
- భక్తి, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనం
- భద్రాచలం ఎదురు కోలు మహోత్సవం



**భద్రాచలం,మార్చి 26,(డిడి9 వార్త)**
దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం క్షేత్రంలో శ్రీ సీతారాముల ఎదురు కోలు మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పర్వదినం సందర్భంగా భక్తులు వేలాదిగా తరలివచ్చి, ఆ దివ్య దర్శనాన్ని కళ్లారా ఆస్వాదించారు. ఆలయం సర్వాంగ సుందరంగా అలంకరించబడగా, పుష్పాల సోయగం, మంగళవాయిద్యాల నినాదం, వేదమంత్రాల ఘోషల మధ్య ఉత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది.
సీతమ్మ తల్లి, రామయ్య స్వామి ఎదురు కోలు వేడుకలో పండితులు చేసిన వ్యాఖ్యలు భక్తులను ఆలోచనలో ముంచెత్తాయి. "సీతమ్మ తల్లి గొప్పది అంటే కాదు, కాదు... రామయ్య తండ్రి గొప్ప" అంటూ వారు చెప్పిన భావం ఆధ్యాత్మిక లోతులను ప్రతిబింబించింది. కుటుంబ విలువలు, ధర్మం, భక్తి—ఇవి అన్నీ కలిసిన పవిత్ర బంధాన్ని ఈ వ్యాఖ్యలు ప్రతిపాదించాయి.
ఈ సందర్భంగా పూజలు, హోమాలు, హారతులు ఘనంగా నిర్వహించగా, భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని, ఈ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.
భద్రాచలం సీతారాముల ఎదురు కోలు మహోత్సవం కేవలం ఒక ఆచారం మాత్రమే కాదు, అది భక్తి, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనం. ప్రతి భక్తుడి హృదయంలో భక్తి జ్యోతిని వెలిగించే ఈ దివ్య వేడుక మరువలేనిది.






# శోభాయాత్రల్లో డీజేలు నిషిద్ధం : పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**నిజామాబాద్ జిల్లా 26మార్చి(డీడీ9 వార్త) :**
జిల్లాలో జరగనున్న శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి శోభాయాత్రలను ఆధ్యాత్మిక వాతావరణంలో, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు. గురువారం పోలీస్ కమిషనరేట్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు, నిర్వాహకులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ర్యాలీల సందర్భంగా డీజే సౌండ్ సిస్టమ్స్ వాడకాన్ని పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు. అలాగే అనుమతి లేకుండా డ్రోన్లను వాడకూడదని హెచ్చరించారు. శోభాయాత్రలు గత ఏడాది నిర్వహించిన పాత మార్గాల్లోనే జరగాలని, కొత్త రూట్లకు ఎలాంటి అనుమతులు ఉండవని తేల్చి చెప్పారు. నిర్వాహకులు తప్పనిసరిగా వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో పండుగలను జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వారెడ్డి, టౌన్ ఏసీపీ ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం, వివిధ విభాగాల సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. అలాగే విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, ఆర్య సమాజ్, హిందూ వాహిని, ఏబీవీపీ సంఘాల ప్రతినిధులు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.





కొన్నాళ్ల నుంచి బాలీవుడ్ హాట్ బ్యూటీ వాణీ కపూర్ స్టార్ డమ్ కోసం వెయిట్ చేస్తోంది. కానీ ఆ అదృష్టం మాత్రం దక్కడం లేదు. ఆఫర్స్, హిట్స్ లేక అల్లాడిపోతున్నారు. తనతో పాటు కెరీర్ స్టార్ట్ చేసిన ఆమె బెస్టీ రాశీ ఖన్నా తెలుగు, తమిళ్లో స్టార్ డమ్ తెచ్చుకుని.. బాలీవుడ్‌లో ఆఫర్స్ అందుకుంటోంది. కానీ వాణీ మాత్రం సరైన అవకాశాల్లేక స్ట్రగుల్స్ ఫేస్ చేస్తూనే ఉంది. కెరీర్ స్టార్ట్ చేసి పుష్కర కాలం అవుతున్నా.. చెప్పుకోదగిన హిట్స్ లేవు.

శుద్ద్ దేశీ రొమాన్స్, బేఫికర్, వార్ లాంటి చిత్రాలు వాణీ కపూర్‌కు స్టార్‌డమ్ తెచ్చిపెట్టినా.. ఆ తర్వాత వరుస ఫ్లాపులు ఆమె కెరీర్‌ను డైలమాలో పడేశాయి. గత ఏడాది రైడ్ 2తో గట్టెక్కానని ఫీలైనా.. ఆ వెంటనే వచ్చిన అబీర్ గులాల్ మూవీ వాణీ ఇమేజ్ డ్యామేజ్ చేసింది. వరుస ఫ్లాపులు వాణీ కెరీర్‌ను గ్రాఫ్ డౌన్ ఫాల్ చేయడంతో పాటు, ఆఫర్లు కూడా తగ్గేలా చేశాయి. హృతిక్ రోషన్, రణవీర్ సింగ్, అజయ్ దేవగన్, అక్షయ్ కుమార్ లాంటి స్టార్ హీరోలతో నటించినా.. ఇప్పుడు చేతిలో చెప్పుకోదగ్గ సినిమాలు కూడా లేవు.

ఓవైపు హిట్స్, మరోవైపు ఆఫర్స్ లేక అల్లాడిపోతున్న వాణీ కపూర్ సోషల్ మీడియాలో మాత్రం రచ్చ చేస్తున్నారు. టూ పీస్ డ్రెస్‌లో ఫోటోలకు ఫోజులిస్తూ.. సమ్మర్‌ను మరింత హీట్ ఎక్కిస్తున్నారు. తన స్టన్నింగ్ లుక్స్‌తో యూత్‌తో పాటు మూవీ మేకర్స్ అటెన్షన్ గ్రాబ్ పనిలో ఈ డిల్లీ గాళ్ ఉన్నారు. సిల్వర్ స్క్రీన్‌పై గ్లామర్ షోకు అడ్డుచెప్పని వాణీ.. ఇప్పుడు నెట్టింట్లో కూడా టూ పీస్ అవుట్ ఫిట్‌లో ప్రొఫైల్ బిల్డ్ చేసుకుంటున్నారు. వాణీ మళ్లీ ట్రాక్‌లోకి వస్తారేమో చూడాలి.

# టూ పీస్ అవుట్ ఫిట్‌లో రచ్చ..

# ట్రెడిషనల్ లుక్‌లో మెరిసిన అందాల భామ



తన సహజసిద్ధమైన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న రితిక నాయక్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈమె విశ్వక్ సెన్ ప్రధాన పాత్రలో రూపొందిన 'ఆకాశవనంలో అర్జున కళ్యాణం' చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అయింది. ఈ సినిమా మంచి ప్రేక్షకాదరణ పొందడం, అందులో ఈమె తన నటనతో ప్రేక్షకులను మెప్పించడంతో మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది.

ఆ తర్వాత ఈ బ్యూటీ వరుసగా సినిమాలు చేయకుండా, ఆచితూచి కథలను ఎంచుకుంటూ ముందుకు సాగుతోంది. కొంతకాలం క్రితం ఈమె 'మిరాయ్' అనే పాన్ ఇండియా చిత్రంలో హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో కూడా ఎక్కడా స్కిన్ షోకు ప్రాధాన్యం ఇవ్వకుండా, తన నటనతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంది. సినిమాల్లో ఎక్కువగా గ్లామర్ షో చేయకుండా అభిమానులను సంపాదించుకున్న ఈ చిన్నది, సోషల్ మీడియాలో కూడా అదే పద్ధతిని ఫాలో అవుతోంది. తాజాగా ఈమెకు సంబంధించిన కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ ఫోటోలలో రితిక నాయక్ పీచ్ కలర్ ట్రెడిషనల్ లెహంగా ధరించి ఎంతో అందంగా మెరిసింది. మ్యాచ్ అయ్యే ఎంబ్రాయిడరీ వర్క్, దుపట్టా ఆమె లుక్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాయి. ముఖ్యంగా ఆమె క్యూట్ స్మైల్, కర్లీ హెయిర్ స్టైల్ ఈమె అందాన్ని రెట్టింపు చేశాయి. ఈ ట్రెడిషనల్ అవుట్‌ఫిట్‌లో రితిక నాయక్ ఎంతో క్యూట్‌గా, సొగసుగా మెరిసిపోతూ అభిమానులను ఫిదా చేస్తోంది. దాంతో ఈ బ్యూటీకి సంబంధించిన ఈ ట్రెడిషనల్ లుక్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, నెటిజన్ల నుంచి ప్రశంసలను అందుకుంటున్నాయి.



# త్వరలోనే 'బ్రో 2'...

పవన్ కళ్యాణ్, సాయి దుర్గా తేజ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'బ్రో' చిత్రం 2023లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా తమిళ చిత్రం 'వినోదయ సీతం'కు రీమేక్‌గా రూపొందింది. తమిళ, తెలుగు రెండు వర్షన్‌లకూ సముద్రఖని దర్శకత్వం వహించారు. మంచి అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను పర్వాలేదనే స్థాయిలో ఆకట్టుకుంది. తాజాగా సముద్రఖని ఓ సినిమా ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఆ సందర్భంగా 'బ్రో' సీక్వెల్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 'బ్రో 2' చేయాలని తనకు ఎంతో ఆసక్తి ఉందని ఆయన తెలిపారు. పవన్ కళ్యాణ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే ఆలస్యం, ఆయన ఒప్పుకుంటే వెంటనే సినిమా ప్రారంభిస్తానని చెప్పుకొచ్చారు. దీంతో పవన్ కళ్యాణ్ ఓకే చెప్పడమే మిగిలి ఉందని, ఆయన అంగీకరిస్తే 'బ్రో 2' త్వరలోనే ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# గ్లామర్ లోకంలో 'గిన్నిస్' సుందరి: వెండితెరపై ద్రిషికా చందర్ జోరు!



**నటిగా పరిధిని విస్తరించుకుంటున్న 'ద్రిషికా చందర్' - త్వరలో మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో ప్రేక్షకుల ముందుకు..**

గ్లామర్ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటూ దూసుకుపోతున్నారు యువ నటి ద్రిషికా చందర్. కేవలం అందంతోనే కాకుండా, అద్భుతమైన నటనతోనూ విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్నారామె. న్యూయార్క్‌లోని ప్రతిష్ఠాత్మక పార్సన్స్ స్కూల్ ఆఫ్ డిజైన్‌లో విద్యనభ్యసించిన ద్రిషికా, నటిగానే కాకుండా సమర్థవంతమైన వక్తగా కూడా రాణిస్తుండటం విశేషం.

అంతర్జాతీయ ఖ్యాతి.. గిన్నిస్ రికార్డులు: థియేటర్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించిన ద్రిషికా, తెలుగు షార్ట్ ఫిల్మ్ 'మనసానమః'తో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చారు. ప్రపంచంలోనే అత్యధిక అవార్డులు సాధించిన చిత్రంగా గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించిన ఈ మూవీ ద్వారా ఆమె అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందారు. ఈ చిత్రంలో ఆమె నటనకు ఏకంగా 40కి పైగా 'ఉత్తమ నటి' అవార్డులు రావడం ఆమె ప్రతిభకు నిదర్శనం.

బహుభాషా నటిగా ప్రస్థానం:ఇప్పటికే తెలుగులో నాలుగు, హిందీలో రెండు చిత్రాలతో అలరించిన ద్రిషికా, ప్రస్తుతం మలయాళ చిత్ర సీమలోకి అడుగుపెట్టారు. జియో సినిమాలో విడుదలైన 'హే కమీనీ' చిత్రంతో బాలీవుడ్‌లో మంచి మార్కులు కొట్టేశారు. తెలుగులో 'బుచ్చి నాయుడు కండ్రిగ', 'ఎ బ్యూటిఫుల్ గర్ల్' వంటి చిత్రాలతో ప్రేక్షకులకు చేరువైన ఈమె, ప్రస్తుతం 'సుయోధన' అనే భారీ చిత్రంతో విడుదలకు సిద్ధంగా ఉన్నారు.

వైవిధ్యమే ఆమె బలం:వెండితెరపైనే కాకుండా నాటక రంగంలోనూ ద్రిషికా తన ముద్ర వేశారు. 'ఏవం ఇంద్రజిత్' అనే హిందీ నాటకంలో ఆరు విభిన్న కోణాలున్న పాత్రను పోషించి అందరినీ ఆశ్చర్యపరిచారు. జాతీయ అవార్డు గ్రహీత నివాస్ దర్శకత్వంలో 'వే 2 న్యూస్' వంటి ప్రముఖ యాప్స్ కోసం చేసిన వాణిజ్య ప్రకటనలు ఆమెకు మంచి క్రేజ్ తెచ్చాయి. హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, తెలుగు భాషలపై పట్టున్న ఈ ముద్దుగుమ్మ, రాబోయే రోజుల్లో మరిన్ని విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. తన ఇన్స్టాగ్రామ్ (@drishikachander) ద్వారా నిరంతరం అభిమానులతో టచ్‌లో ఉంటూ తన అప్‌డేట్స్‌ను పంచుకుంటున్నారు.



# ఈ సారి సరికొత్త మమితను చూస్తారు..

బ్యాక్ టు బ్యాక్ చిత్రాలతో అలరిస్తున్న కోలీవుడ్ స్టార్ ధనుష్.. ప్రస్తుతం 'కారా' సినిమాతో బిజీగా ఉన్నాడు. విఘ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ అధినేత కె. గణేష్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రతి అప్డేట్ ఎంతో ఆకట్టుకోగా.. తాజాగా ఇందులో ధనుష్ సరసన మలయాళ బ్యూటీ మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తున్నట్లు అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక రిలీజ్ చేసిన పోస్టర్‌లో మమిత డీగ్లామరస్‌గా కనిపించి అందరిని షాక్‌కు గురిచేసింది. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న డైరెక్టర్ విఘ్నేష్ మమిత పాత్రపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు.

'మమిత ఇంతకుముందు ద్యూడ్, ఫీల్‌గుడ్ తరహా సినిమాల్లో నటించి, తనకంటూ ఒక ప్రత్యేక అభిమాన గనాన్ని సంపాదించుకుంది. అయితే ఈ సినిమా విషయానికొస్తే.. ఇందులో గ్లామర్ అంశాలు ఏమాత్రం ఉండవని నేను ఆమెకు స్పష్టంగా చెప్పాను. ఆమె తనను తాను పూర్తిగా ఒక రామనాథపురం పల్లెటూరి అమ్మాయిగా మార్చుకుంది. మేకప్ నుండి దుస్తుల వరకు, ఒక నిజమైన పల్లె మహిళలా కనిపించడానికి, ఆ భావనను సొంతం చేసుకోవడానికి మమిత ఎంతో కృషి చేసింది. కేవలం నటనలో మాత్రమే కాదు, ఆ పాత్రలోని భావోద్వేగ గాఢతను, ఆమె పడే కష్టాలను తెరపై ఆవిష్కరించడంలోనూ తను అద్భుతంగా రాణించింది. మమిత తన నటనతో మీ మనసులను నిజంగా కదిలిస్తుంది. కారా సినిమాతో ప్రేక్షకులు ఇంతకుముందు ఎప్పుడూ చూడని మమిత యొక్కసరికొత్త రూపం చూడబోతున్నా' అని తెలిపాడు.

# రవితేజ 'ఇరుముడి' నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్



హిట్, ఫ్లాప్స్‌తో సంబంధం లేకుండా వరుస చిత్రాలు చేస్తున్న మాస్ మహారాజా రవితేజ ఈ ఏడాది 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సంక్రాంతి స్పెషల్‌గా రిలీజైన ఈ చిత్రం పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఈ సినిమా సక్సెస్ తర్వాత రవితేజ తన 77వ చిత్రంపై ఫోకస్ పెట్టాడు. 'ఇరుముడి' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ రివేంజ్ డ్రామాగా రూపొందుతోన్న ఈ మూవీలో తండ్రి పాత్రలో రవితేజ కనిపించబోతున్నాడు. ఇప్పటికే ఇందులో నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చెయ్యగా మంచి రెస్పాన్స్ వచ్చింది.

ఈ క్రమంలోనే తాజాగా శ్రీరామనవమి పండుగ సందర్భంగా స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. 'ప్రేమ, ఆప్యాయతతో ముడిపడిన ఒక తండ్రి, ముచ్చటైన కూతురి కథ' అనే క్యాప్షన్ ఇచ్చి షేర్ చేసిన ఈ పోస్టర్‌లో రవితేజ తన కూతురుతో ఎంతో సంతోషంగా ఉన్నట్లు చూపించారు. ప్రజెంట్ ఈ పోస్టర్ నెట్టింట విశేషంగా ఆకట్టుకుంటోంది. కాగా.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా, సాయి కుమార్, అజయ్ ఘోస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ డిఫరెంట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్ త్వరలో ప్రకటించనున్నారు మేకర్స్.

# అనుకున్నదే అయిందా?

## వెనక్కి తగ్గిన పెద్ది, కొత్త రిలీజ్ డేట్ ఇదేనా?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'పెద్ది' చిత్రం విడుదల తేదీపై మరోసారి సందిగ్ధత నెలకొంది. ముందుగా ఈ చిత్రాన్ని చరణ్ పుట్టినరోజు కానుకగా మార్చి 27న విడుదల చేయాలని భావించినా, అది సాధ్యం కాకపోవడంతో అధికారికంగా ఏప్రిల్ 30, 2026కి వాయిదా వేశారు. అయితే, తాజా పరిణామాలు చూస్తుంటే ఈ తేదీ కూడా మారే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా వాయిదా పడబోతుందనే వార్తలకు ఊతమిస్తూ, ఓవర్సీస్ మార్కెట్‌లో బుకింగ్స్ తేదీలు మారిపోయాయి. మొదట మార్చి 27 నుంచి ప్రారంభం కావాల్సిన ఓవర్సీస్ అడ్వాన్స్ బుకింగ్స్, ఇప్పుడు ఏప్రిల్ 8వ తేదీకి వెళ్లింది. దీనికి కారణం సాంకేతిక కారణాలు అని చెబుతున్నప్పటికీ, సాధారణంగా పెద్ద సినిమాల బుకింగ్స్ ఇలా వెనక్కి వెళ్లాయంటే, సినిమా విడుదల తేదీలో కూడా మార్పు ఉండే అవకాశం ఉందని ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు.ప్రస్తుత ఉన్న సమాచారం ప్రకారం, సినిమా షూటింగ్ ఇంకా కొంత భాగం మిగిలి ఉండటం మరియు పోస్ట్ ప్రొడక్షన్ పనులకు మరింత సమయం పట్టేలా ఉండటంతో, సినిమాను మే 21, 2026కి వాయిదా వేసే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అంటే, మూడు వారాలు వెనక్కి వెళ్లనుందన్నమాట. అయితే చిత్ర యూనిట్ మాత్రం ఏప్రిల్ 30 నాటికే సినిమాను సిద్ధం చేయాలని శతవిధాలా ప్రయత్నిస్తోంది. కానీ, క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడకూడదనే ఉద్దేశంతో ఒకవేళ పనులు పూర్తి కాకపోతే మే నెలకు వెళ్లడం ఖాయమని తెలుస్తోంది. అయితే, మరోవైపు రామ్ చరణ్ మాత్రం కంటి గాయమైన కూడా షూటింగ్ సకాలంలో పూర్తి చేయాలనే పట్టుదలతో, విరామం తీసుకోకుండా తిరిగి సెట్స్‌లోకి అడుగుపెట్టారు. బుచ్చిబాబు కూడా ఎట్టిపరిస్థితుల్లోను ఏప్రిల్ 30న సినిమాను




థియేటర్లోకి తీసుకురావాలనే పట్టుదలతో ఉన్నాడు. రేపు చరణ్ బర్త్ డే సందర్భంగా టీజర్ కూడా రిలీజ్ చేస్తున్నారు. కాబట్టి, మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వస్తే తప్ప ప్రస్తుతానికి పెద్ది వాయిదా లేనట్టే!